తెలుగు దినపత్రిక

ప్రభాత

jayabheridaily.com

# జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 01
సంచిక : 01

పేజీలు : 8
వెల : 4

గురువారం, 13-07-2023



**విలేకర్లు కావలెను**

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్‌లో
నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....

**ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం**

**అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత**

9391 544 889 call me


## రేవంత్ వ్యాఖ్యలతో

# మళ్లీ వర్గపోరు

### కొందరు తప్పంటే.. కొందరు ఒప్పు.. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం సన్నగిల్లేనా..

**జయభేరి, హైదరాబాద్**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటుంది అనుకుంటున్నా సమయంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఇప్పుడు స్వంత పార్టీలోనే దుమారం రేగుతుంది. మళ్లీ కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం షురూ అయింది. రేవంత్ రెడ్డి ఉచిత కరెంట్ పై చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు భిన్నంగా స్పందిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉచిత కరెంట్ రద్దు చేస్తారని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డి వర్గంపై ఆగ్రహం తో కొందరు నేతలు... సందర్భం దొరికిందని రేవంత్ పై విమర్శలు మొదలెట్టారు. దేశంలో ఉచిత విద్యుత్ స్కీమ్ తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని, రేవంత్ రెడ్డి అలా ఎలా మాట్లాడతారని ఎదురు దాడికి దిగారు. పార్టీలో వ్యక్తిగత అభిప్రాయాలకు చోటులేదన్నారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరో అడుగుముందుకేసి రేవంత్ రెడ్డి తప్పుచేశారని తేల్చేశారు. సీతక్క కూడా సీఎం కావొచ్చని చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుబట్టారు. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఏ సందర్భంలో అన్నారో తెలియదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 24 గంటలూ నాణ్యమైన విద్యుత్ ఇచ్చే బాధ్యత తమదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 10 గంటలు కూడా విద్యుత్ ఇవ్వట్లేదని, తాము అధికారంలోకి వస్తే నాణ్యమైన విద్యుత్ ఇస్తామన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఈ అంశాన్ని చేరుస్తామన్నారు. రేవంత్ రెడ్డి ఒక్కరే పార్టీలో నిర్ణయం



తీసుకోలేరని, అంతా కలిసి సమిష్టి నిర్ణయం తీసుకుంటారన్నారు. సీఎం ఎవరనేది అధిష్ఠానం నిర్ణయిస్తుందని ఆరోపించగా రేవంత్ రెడ్డిని మరో వర్గం సపోర్టు చేస్తుంది.టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యల్లో తప్పులేదని వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సీతక్క సీఎం అయితే తప్పేంటన్నారు. ఉచిత విద్యుత్ పథకం

మిగతా 2 లో



## తెలంగాణ కాంగ్రెస్ సీఎం అభ్యర్థిపై

# ఠాక్రే క్లారిటీ

### సీఎం అభ్యర్థి ఎవరో ఇప్పుడు చెప్పలేమని వెల్లడి

**జయభేరి, హైదరాబాద్**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు సీఎం అభ్యర్థి ఎవరనే దానిపై గత కొంతకాలంగా జోరుగా చర్చ నడుస్తోంది. ఇటీవల అమెరికాలో జరిగిన ఎన్ఆర్ఐల సమావేశంలో సీతక్క పేరును రేవంత్ రెడ్డి తెరపైకి తీసుకురావడం ఆ పార్టీలో చిచ్చు రేపింది. సీతక్కకు సీఎంగా అవకాశం ఉండదని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. సీఎంగా ఎవరికైనా అవకాశం దక్కవచ్చన్నారు. రేవంత్ రెడ్డి సీఎం క్యాండిడేట్ గురించి చర్చ పక్కనపెట్టి కాంగ్రెస్‌ను గెలిపించేలా కృషి చేయాలని సూచించారు.ఈ క్రమంలో తెలంగాణ కాంగ్రెస్ సీఎం అభ్యర్థిపై రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే క్లారిటీ ఇచ్చారు. సీఎంగా ఎవరికైనా అవకాశం లభించవచ్చని, ఇప్పుడు చెప్పలేమని తెలిపారు.

కాంగ్రెస్‌లో అందరికీ అవకాశాలు ఉంటాయని, సీఎం అభ్యర్థి గురించి ఇప్పుడే చర్చించడం సరికాదని చెప్పారు. కాంగ్రెస్ సీఎం అభ్యర్థిని ఎమ్మెల్యేల అభిప్రాయం తీసుకున్నాకే అధిష్టానం నిర్ణయిస్తుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ గ్రాఫ్ రోజురోజుకు పెరుగుతుందని, తెలంగాణ ప్రజల్లో కాంగ్రెస్ పట్ల విశ్వాసం ఉందన్నారు. ప్రజల కోసం కేసీఆర్ ప్రభుత్వం పని చేయడం లేదని, తన కుటుంబ ప్రయోజనాల కోసమే కేసీఆర్ ప్రయత్నం చేస్తున్నారన్నారు.బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒక్కటేనని, బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని మాణిక్ రావు ఠాక్రే ఆరోపించారు. ఉచిత విద్యుత్ విషయంలో కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుందని, రైతులకు మేలు చేసేది కాంగ్రెస్ పార్టీనేనన్నారు. అమెరికాలో రేవంత్ చేసిన వ్యాఖ్యలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తెలంగాణ ప్రజలను, రైతులను బీఆర్ఎస్ మోసం చేస్తుందని విమర్శించారు. రైతులకు కాంగ్రెస్ ఎప్పుడూ అండగా ఉంటుందని, అబద్దాలను ప్రచారం చేస్తూ కేసీఆర్ రాజకీయాలు చేస్తున్నారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ బలోపేతం అవుతుందని, అది కేసీఆర్‌కు కష్టంగా మారిందన్నారు. కాళ్ల కింద భూమి కదులుతుండడంతోనే కేసీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మాణిక్ రావు ఠాక్రే ఆరోపించారు.

## విపత్తు నిర్వహణ నిధులను

# విడుదల చేసిన కేంద్రం

### 22 రాష్ట్రాలకు రూ.7532 కోట్లు విడుదల



**జయభేరి, జాతీయం**

దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాల్లో వీటి ప్రభావం అధికంగా ఉంది. వరదల కారణంగా పలు రాష్ట్రాలు భారీ నష్టాన్ని చవిచూస్తున్నాయి. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు విపత్తుల ప్రతిస్పందన నిర్వహణ నిధులను విడుదల చేసింది. 22 రాష్ట్రాల్లోని రాష్ట్ర విపత్తు స్పందన నిధి కోసం మొత్తంగా రూ.7532 కోట్లు విడుదల

మిగతా 2 లో




## ఉచిత విద్యుత్‌పై రేవంత్

# క్షమాపణలు చెప్పాల్సిందే

**జయభేరి, హైదరాబాద్:**

ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా నగరంలోని విద్యుత్‌సౌధ వద్ద భారాస ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రైతులు సంతోషంగా బతకాలంటే పంటలకు నాణ్యమైన విద్యుత్ ఉండాలని భారాస ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భారాస నేతలు, కార్పొరేటర్లు పాల్గొని రేవంత్, కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ రైతులకు సీఎం కేసీఆర్ నాణ్యమైన విద్యుత్.. కాళేశ్వరం నీళ్లు ఇస్తున్నారని చెప్పారు. తెలంగాణలో అమలవుతున్న రైతుబంధు పథకం దేశంలో ఎక్కడా లేదన్నారు. రేవంత్ చేసిన వ్యాఖ్యలతో కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ బోగస్ అని అర్థమైందని ఆమె వ్యాఖ్యానించారు. ”60 ఏళ్ల పాటు దేశంలో అధికారంలో కొనసాగిన కాంగ్రెస్ పాలనలో రైతులు ఇబ్బందులు పడ్డారు. రైతులకు 24 గంటల విద్యుత్ ఎందుకు ఇవ్వొద్దు? పరిశ్రమలకు ఇవ్వొద్దు అనే ధైర్యం రేవంత్‌కు ఉందా? మూడు పూటలా అన్నం పెట్టే రైతులకు 3 గంటలే విద్యుత్ ఇవ్వాలనే రేవంత్‌ను ఊరు పొలిమేర వరకు తరిమికొట్టాలి. రైతులకు ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలి. రేవంత్ క్షమాపణ చెప్పే వరకు కాంగ్రెస్ నేతలను గ్రామాల్లో తిరగనీయొద్దని కవిత మండిపడ్డారు.



**చైనా ఆధిపత్యానికి భారత్ చెక్**

2 లో

## వరుణుడి బీభత్సంతో

# 100 మందికి పైగా మృతి

### హిమాచల్ ప్రదేశ్‌లో 90 మంది మరణించారు..



**జయభేరి, న్యూఢిల్లీ:**

గత కొన్ని రోజులుగా దేశ వ్యాప్తంగా ఎడ తెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాల్లో వరుణుడు బీభత్సం సృష్టిస్తున్నాడు. ఢిల్లీ సహా హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్ముకశ్మీర్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్‌లో కుండపోతగా వర్షాలు కురుస్తున్నాయి. భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవిస్తోంది. భారీ వర్షాలు, వరద సంబంధిత ఘటనల్లో ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా 100 మందికి పైగా మరణించారు. ఇందులో అత్యధికంగా హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోనే 90 మంది ప్రాణాలు కోల్పోయారు. గత కొన్ని రోజులుగా హిమాచల్ ప్రదేశ్ భారీ వర్షాలకు అతలాకుతలమవుతోంది. రాష్ట్రంలోని అనేక నదులు ఉప్పొంది ప్రవహిస్తున్నాయి. పలుచోట్ల భారీగా కొండచరియలు విరిగి పడుతున్నాయి. భారీ వర్షాలు, వరదల కారణంగా రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో సుమారు 300 మందికిపైగా

మిగతా 2 లో

ప్రభాత జయభేరి
jayabheridaily.com

# రేవంత్ వ్యాఖ్యలతో మళ్లీ వర్గపోరు

మొదటిపేజీ తరువాయి

తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్ ఇస్తామని వెల్లడించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను పూర్తిగా వినకుండా మంత్రులు దిగజారి మాట్లాడుతున్నారని, రైతులను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఎంపీ కోమటిరెడ్డి పూర్తి వీడియో చూసి స్పందిస్తే బాగుండేదని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరైనా సీఎం అయ్యే ఛాన్స్ ఉందని చెప్పడమే రేవంత్ రెడ్డి ఉద్దేశన్నారు.రైతులకు ఉచిత విద్యుత్‌పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను బీఆర్ఎస్ వక్రీకరించిందని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలో రైతులకు అనుకూలంగా పనిచేసిన పార్టీ కాంగ్రెస్ ఒక్కటే అని తెలిపారు.
విద్యుత్ కొనుగోలులో అవినీతిపై రేవంత్ రెడ్డి మాట్లాడితే దానిని వక్రీకరిస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ కొనుగోలులో జరిగిన అవినీతిపై బహిరంగ చర్చకు బీఆర్ఎస్ నేతలు సిద్ధమా అని సవాల్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణ చూసి బీఆర్ఎస్‌కు భయం పట్టుకుందన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్, అన్ని పంటలకు మద్దతు ధర ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించిందని తెలిపారు. మోదీ తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలకు మద్దతు ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీకి రైతుల గురించి మాట్లాడే అర్హత లేదని పొన్నం ప్రభాకర్ విమర్శించారు.

# అమర్‌నాథ్ యాత్రలో ఐదుగురు భక్తులకు గుండెపోటు

## ఈ ఏడాది మృతి చెందిన వారి సంఖ్య 19

జయభేరి, జాతీయం

అమర్‌నాథ్ యాత్రలో గడిచిన 24గంటల వ్యవధిలో ఐదుగురు యాత్రికులు గుండెపోటుతో మృతిచెందినట్లు అధికారులు తెలిపారు. దక్షిణ కశ్మీర్‌లోని హిమాలయాల్లో జరిగే ఈ యాత్రకు వెళ్లిన వారిలో ఈ ఏడాది మృతి చెందిన వారి సంఖ్య 19కి చేరినట్టు అధికారులు వెల్లడించారు. తాజాగా మృతి చెందిన ఐదుగురిలో అనంతనాగ్ జిల్లాలోని పెహల్గాం మార్గంలో ముగ్గురు.. గాందర్‌బల్ జిల్లా బల్తాల్ మార్గంలో ఇద్దరు ఉన్నట్టు అధికారులు తెలిపారు. మృతుల్లో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇద్దరు, మధ్యప్రదేశ్‌కు చెందిన మరో ఇద్దరు ఉండగా.. ఇంకో వ్యక్తి వివరాలను గుర్తించాల్సి ఉందని తెలిపారు.అమర్‌నాథ్ యాత్ర విధులకు వెళ్లిన ఒక ఐటీబీపీ అధికారి ప్రాణాలు కోల్పోగా.. తాజాగా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఈ యాత్ర మొదలైనప్పట్నుంచి మొత్తం మృతుల సంఖ్య 19కి చేరింది. అమర్‌నాథ్ యాత్రికులు, విధులకు వెళ్లిన భద్రతా సిబ్బంది మరణానికి కారణం అక్కడి అసాధారణ పరిస్థితులే అని అధికారులు చెబుతున్నారు. అధిక ఎత్తులో ఆక్సిజన్ గాఢత తక్కువగా ఉండటం వల్ల గుండెపోటుకు గురయ్యే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. మంగళవారం వరకు అమర్‌నాథ్ క్షేత్రాన్ని 1,37,353మంది యాత్రికులు సందర్శించారని అధికారులు వెల్లడించారు. దక్షిణ కశ్మీర్‌లోని హిమాలయాల్లో 3,880 మీటర్ల ఎత్తున ఉన్న అమర్‌నాథ్ పుణ్యక్షేత్ర వార్షిక యాత్ర జులై 1 నుంచి మొదలై ఆగస్టు 31 వరకు కొనసాగనున్న విషయం తెలిసిందే.





# చైనా ఆధిపత్యానికి భారత్ చెక్

జయభేరి, జాతీయం

చైనా ఆధిపత్యాన్ని వ్యతిరేకించే ఫ్రాన్స్ కూడా భారత్‌కు అండగా నిలుస్తోంది. ఇప్పటికే భారత వాయుసేనను పటిష్టం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న రాఫెల్ ఫైటర్ జెట్ విమానాలను భారత్‌కు విక్రయించి కీలక రక్షణ భాగస్వామిగా ఉన్న ఫ్రాన్స్ ఇప్పుడు రూ.90,000 కోట్ల ఒప్పందంతో నావికాదళాన్ని బలోపేతం చేసే రక్షణ పరికరాలను అందించడానికి సిద్ధంగా ఉంది. ఈ నెల 13 నుంచి 15 వరకు భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్ పర్యటనలో ఈ అంశమే కీలకం కానుంది. హిందూ మహాసముద్ర ప్రాంతంలో దూకుడుగా వ్యవహరిస్తున్న చైనాను ఢీకొట్టేందుకు భారత్‌కు ఈ పర్యటన తోడ్పడనుంది. ఫ్రాన్స్‌లో జరిగే 'బస్టిల్ డే' వేడుకలకు ప్రధాని మోదీ గౌరవ అతిథిగా హాజరుకానున్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తర్వాత ఈ వేడుకకు ఆహ్వానం అందుకున్న రెండవ భారత ప్రధాని మోదీ. ఈ పర్యటనలో భారత్ -ఫ్రాన్స్ దేశాల మధ్య భౌగోళిక వ్యూహాత్మక సంబంధాలను పెంపొందించే లక్ష్యంతో అనేక ఒప్పందాలు, ప్రకటనలు ఉంటాయని సమాచారం. అందులో 26 రాఫెల్ M ఫైటర్ జెట్లతో పాటు మూడు స్కార్పెన్‌క్లాస్ డీజిల్‌ఎలక్ట్రిక్ అటాక్ సబ్‌మెరైన్‌ల కొనుగోలు డీల్ అత్యంత కీలకమైనది.

**నౌకాదళం మరింత బలోపేతం**

సరిహద్దుల్లో అనునిత్యం కయ్యానికి కాలుదువ్వుతున్న చైనా, మరోవైపు సముద్రంలోనూ ఇదే తరహా దూకుడు ప్రదర్శిస్తోంది. చైనా కవ్వింపు చర్యలకు చెక్ పెట్టడం కోసం తమ వాయుసేనను పటిష్టం చేసుకునేందుకు ఫ్రాన్స్ నుంచి అధునాతన యుద్ధ విమానాలైన రాఫెల్ ఫైటర్ జెట్లను సమకూర్చుకున్న భారత్, ఇప్పుడు సముద్రంలో చైనా ఆధిపత్యానికి కళ్లెం వేసేందుకు నావికాదళం అమ్ములపొదిలో అధునాతన ఫైటర్ జెట్లను సమకూర్చుకునే ప్రయత్నాలు చేస్తోంది. ఎయిర్‌ఫోర్స్ దగ్గరున్న రాఫెల్ ఫైటర్ జెట్లకు మెరైన్ వెర్షన్ గా పేర్కొనే రాఫెల్M ఫైటర్ జెట్ల కొనుగోలుకు భారత్ సిద్ధమైంది. యుద్ధ నౌక మీద నుంచి దూసుకెళ్లి నిప్పుల వర్షం కురిపించగల ఆధునిక ఫైటర్ జెట్లలో ఇవి అత్యుత్తమమైనవి. ప్రస్తుతం 'INS విక్రాంత్' వంటి భారత యుద్ధ నౌకలు మిగ్29KS రకం యుద్ధ విమానాలను కలిగి ఉన్నాయి. రక్షణ రంగ నిపుణులు ఎవరైనా సరే వీటికి కాలం చెల్లిందనే చెబుతారు. వాటి స్థానంలో రాఫెల్M రకం అత్యాధునిక యుద్ధ విమానాలు యుద్ధ నౌకలపైకి చేరితే భారత నావికాదళం ప్రపంచంలో బలమైన నావికదళాన్ని కలిగిన దేశాల సరసన చేరుతుంది. ఇప్పటికే వాయుసేనలో కూడా రాఫెల్ ఫైటర్ జెట్లనే ఉపయోగిస్తున్న భారత సైనిక బలగాలకు వాటి మెరైన్ వెర్షన్లను ఉపయోగించడం సులభతరం అవుతుంది. పైలట్లకు శిక్షణలో సమయం ఆదా అవడంతో పాటు యుద్ధ విమానాల నిర్వహణ ఖర్చులు కూడా తగ్గుతాయి.

# విపత్తు నిర్వహణ నిధులను విడుదల చేసిన కేంద్రం


మొదటిపేజీ తరువాయి

చేసింది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు రూ.493.60 కోట్లు కేటాయించగా.. తెలంగాణకు రూ.188.80కోట్లు కేటాయించినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సిఫార్సు మేరకు ఎస్‌డీఆర్ నిధులు విడుదల చేసినట్లు ఆర్థికశాఖలోని వ్యయ విభాగం వెల్లడించింది. దేశవ్యాప్తంగా భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని వీటిలో నిబంధనలను సడలించినట్లు తెలిపింది. గత ఆర్థిక సంవత్సర నిధులకు సంబంధించిన వినియోగ ధ్రువీకరణపత్రాల కోసం వేచిచూడకుండానే ఈ మొత్తాన్ని విడుదల చేస్తున్నట్లు పేర్కొంది.

# వరుణుడి బీభత్సంతో 100 మందికి పైగా మృతి

మొదటిపేజీ తరువాయి

పర్యాటకులు చిక్కుకుపోయారు. పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో 15 మరణాలు సంభవించాయి. ప్రస్తుతం ఆ రెండు రాష్ట్రాల్లో వర్షాలు తగ్గుముఖం పట్టినట్లు తెలుస్తోంది. ఉత్తరాఖండ్ లో గత 24 గంటల్లోనే 9 మంది ప్రాణాలు కోల్పోయారు. పర్వతాల నుంచి బండరాళ్లు జారిపడటంతో యాత్రికులు మరణించారు. మరో 13 మంది గాయపడ్డారు. దేశ రాజధాని ఢిల్లీ ప్రమాదపు అంచుల్లో ఉంది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఢిల్లీలోని యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. ఎగువన ఉన్న హర్యానా నుంచి వరద పోటెత్తడంతో నది నీటిమట్టం ప్రమాదకర స్థాయిలో పెరిగింది. మంగళవారం మధ్యాహ్నానికి నీటి మట్టం 206 మీటర్లు (డేంజర్ మార్క్ 205.33 మీటర్లు) దాటింది. నది ఒడ్డున ఉండే పలు సమీప లోతట్టు ప్రాంతాల్లోకి కూడా నీరు చేరినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల నుంచి వేలాది మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రక్రియను సోమవారం రాత్రి ప్రారంభించారు. నదిపైన ఉండే పాత రైల్వే బ్రిడ్జిని మూసేశారు. ఢిల్లీకి వరద పరిస్థితి లేదని మంత్రి సౌరవ్ భరద్వాజ్ పేర్కొన్నారు.



# హైదరాబాద్ లో ఉండి పిల్లల ఆశ్లీల వీడియోలుచూశాడు

జయభేరి, క్రైం

ఒక యువకుడు హైదరాబాద్ లో ఉండి చదువుకుంటూ తనకు వాట్సాప్ గ్రూపుల్లో వస్తున్న చిన్న పిల్లల ఆశ్లీల వీడియోను చూస్తున్నాడు. అది చాలదన్నట్లు మరికొన్ని గ్రూపులకు షేర్ చేస్తున్నాడు. గత రెండేళ్ల నుంచి ఇలాగే చేస్తున్న ఒక వ్యక్తి నంబర్ ను అమెరికన్ దర్యాప్తు సంస్థ హోమ్ లాండ్ సెక్యూరిటీ ఇన్వెస్టిగేషన్ గుర్తించింది. ఈ విషయాన్ని పలు దర్యాప్తు సంస్థల ఆధారంగా రాచకొండ సైబర్ క్రైమ్ పోలీసులకు చేరవేయగా.. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లికి చెందిన 24 ఏళ్ల యువకుడు హైదరాబాద్ లో ఉంటూ చదువుకుంటున్నాడు. రామాంతపూర్ లో నివాసం ఉంటూ ఎంసీఏ మూడో సంవత్సరం చదువుతున్నాడు. రెండేళ్ల నుంచి ఐదు వాట్సాప్ గ్రూపుల ద్వారా తనకు వస్తున్న అశ్లీల వీడియోలను డౌన్ లోడ్ చేసుకొని చూస్తున్నాడు. అలాగే వాటిని వేరే గ్రూపుల్లో ఫార్వాడ్ చేస్తూ తన స్నేహితులు కూడా చూసే విధంగా చేస్తున్నాడు. ఈ విషయాన్ని అమెరికాలోని సెక్యూరిటీ ఇన్వెస్టిగేషన్స్ సంస్థ గుర్తించింది. వీడియోలు ఫార్వర్డ్ చేస్తున్న నంబర్ ను గుర్తించి, భారత్‌లోని సంబంధిత దర్యాప్తు సంస్థలకు సమాచారం ఇవ్వాలని ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయానికి లేఖ రాసింది. రాయబార కార్యాలయం ఈ విషయాన్ని సీబీఐకి తెలియజేసింది. సీబీఐ తెలంగాణ సీఐడీకీ విషయం చెప్పగా ఈ ఫోన్ నెంబర్ ఆధారంగా ఇన్ స్పెక్టర్ బృందంతో దర్యాప్తు చేయించిన సీఐడీ.. నిందితుడు రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉన్నట్లు గుర్తించింది. ఈక్రమంలోనే తదుపరి చర్యలు తీసుకోవాలంటూ రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్ కు అందించింది. దీంతో సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# భారీ వర్షాల సాక్షిగా.. వీడియో కాన్ఫరెన్స్‌లో పెళ్లి

జయభేరి, హిమాచల్ ప్రదేశ్:

హిమాచల్ ప్రదేశ్‌లో ఎడతెరిపి లేని వర్షాలతో వరదలు, మరోవైపు వరదల ధాటికి కొండచరియలు విరిగిపడి పడటంతో రోడ్లు ధ్వంసం అయ్యాయి. దీంతో ఇంటి నుంచి బయటికి కదల్లేని పరిస్థితి. అలాంటిది పెద్దలు నిర్ణయించిన ముహూర్తానికే ఆన్‌లైన్‌లో పెళ్లి చేసుకుని కొత్త జీవితాన్ని ప్రారంభించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని సిమ్లా జిల్లా కోట్‌ఘర్ ప్రాంతానికి చెందిన ఆశిష్ సింఘాకు, కులు జిల్లాలోని భుంతార్ ప్రాంతానికి చెందిన శివానీ ఠాకూర్‌కు పెళ్లి జరిపించాలని కొద్ది రోజుల క్రితం పెద్దలు ముహూర్తం నిర్ణయించారు. ఇందుకోసం ముందుగానే అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. గత కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో వరదలు తలెత్తాయి. దీంతో రాష్ట్రంలో వరదల ధాటికి రోడ్లు కొట్టుకుపోగా.. మరికొన్ని చోట్ల కొండచరియలు విరిగిపడి రహదారులు మూసుకుపోయాయి. కులు ప్రాంతంలో జనజీవనం స్తంభించిపోయింది.ఈ పరిస్థితుల్లో వధూవరులు కులులో పెళ్లి మండపానికి చేరుకోలేకపోయారు. దీంతో ఆన్‌లైన్‌లో వివాహం జరిపించాలని పెద్దలు నిర్ణయించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆశిష్, శివానీల వివాహం జరిపించారు. ఈ ఆన్‌లైన్ పెళ్లికి వధూవరుల కుటుంబ సభ్యులతోపాటు మాజీ ఎమ్మెల్యే రాకేశ్ సింగ్ కూడా హాజరయ్యారు. అనుకోని పరిస్థితులు ఎదురైనప్పటికీ.. వెనకడుగు వేయకుండా ముహూర్త సమయానికి పెళ్లి జరిపించడంపై కుటుంబసభ్యులతోపాటు కొత్త జంటపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# 45 ఏళ్ల రికార్డును దాటిన యమునా నది



## కేంద్ర సహాయాన్ని కోరిన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్

జయభేరి, జాతీయం:

దేశ రాజధాని ఢిల్లీలో యమునా నది మహోగ్రరూపం దాల్చింది. 45 ఏళ్ల క్రితం నాటి రికార్డును దాటి.. చరిత్రలో తొలిసారి నది నీటిమట్టం ఆల్‌టైం గరిష్ఠానికి చేరింది. దీంతో అనేక కాలనీల్లో వరద నీరు చేరింది. కేంద్ర జల కమిషన్ సమాచారం ప్రకారం.. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి ఢిల్లీ పాత రైల్వే బ్రిడ్జి వద్ద యమునా నది నీటి మట్టం 207.55 మీటర్లకు పెరిగింది. హరియాణా నుంచి నీటిని విడుదల చేయడంతో ఢిల్లీలో యుమనా నది ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. ఈ నది ప్రమాదకర స్థాయి 205.33 మీటర్ల కాగా.. ఆ మార్క్‌ను రెండు రోజుల క్రితమే దాటింది. 2013 తర్వాత మళ్లీ బుధవారం ఉదయమే 207 మార్క్‌ను తాకిన నది నీటిమట్టం.. ఈ మధ్యాహ్నానికి ఏకంగా 207.55 మీటర్లుగా నమోదైంది. ఈ స్థాయిలో నది నీటిమట్టం పెరగడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని యమునా నీటి స్థాయిలు పెరగకుండా జోక్యం చేసుకోవాలని కోరారు. 1978లో యమునా నది నీటి మట్టం 207.49 మీటర్లకు చేరడంతో దిల్లీలో భీకర వరదలు సంభవించాయి. ఇప్పుడు ఆ రికార్డును కూడా దాటడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఇప్పటికే తీర ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలను ఖాళీ చేయించారు. మరోవైపు ప్రజలు నివసిస్తున్న కొన్ని కాలనీల్లోకి వరద ముంచెత్తింది. ఇళ్లు, మార్కెట్లలోకి నీరు చేరి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వరద పరిస్థితుల నేపథ్యంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఉన్నతాధికారులతో అత్యవసరంగా సమావేశమయ్యారు. వరద ముప్పును ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు, వరదలు సంభవించే అవకాశమున్న ప్రాంతాల్లో ఢిల్లీ పోలీసులు ముందు జాగ్రత్తగా 144 సెక్షన్ విధించారు.

# పార్క్ గేటును ఏర్పాటు చేయని పక్షంలో ధర్నా

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ కమలా నగర్ కాలనీలోని పార్క్ స్థలంపై డిప్యూటీ మేయర్ పెత్తనం సరికాదని కాలనీ వాసులు మండిపడ్డారు. ఈ మేరకు కాలనీ వాసులు కార్పొరేషన్ లోని కమీషనర్ కార్యాలయం ముందు ఆందోళన చేసిన అనంతరం కమీషనర్ తో వాగ్వివాదానికి దిగారు. ఈ సందర్భంగా కమలా నగర్ అధ్యక్షుడు చిందు పాండు మాట్లాడుతూ... పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ లోని కమలా నగర్ రొడ్డు నెంబరు 1 లో గల పార్క్ స్థలాన్ని అభివృద్ధి చేసేందుకు కౌన్సిల్ లో తీర్మానం చేసిన అనంతరం నిధుల లేమి కారణంగా కాలనీ వాసులందరం చందాల ద్వారా పార్కుకు ఇరువైపులా గేటు ఏర్పాటు చేశామని, దీనిపై పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ మనసులో అక్కసు పెట్టుకొని మా కాలనీపై పెత్తనం చేసేందుకు కమీషనర్ పై వత్తిడి తెచ్చి గేటు కూల్చివేయించారని వాపోయాడు. కాలనీలో పార్క్ అభివృద్ధి కోసం పాటు పడుతుంటే కబ్జా చేశారంటూ అనవసరమైన ఆరోపణలు చేసి మమ్మల్ని బద్నాం చేసేందుకు కుట్రలు చేశారని అన్నారు. కమీషనర్ వచ్చి కాలనీ వాసుల అభిప్రాయం తెలుసుకోకుండా ఏకపక్షంగా వ్యవహరించి పార్క్ కోసం ఏర్పాటు చేసిన గేటును కూల్చివేశాడని ఇది సరైనది కాదని అన్నారు. ఇప్పటికైన కమీషనర్ మరోసారి వచ్చి పార్క్ అభివృద్ధి కోసం గేటును ఏర్పాటు చేయాలని లేని పక్షంలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కమీషనర్ వంశికృష్ణ ను కలసిన వారిలో బీఅర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తూంకుంట్ల శ్రీధర్ రెడ్డి, కాలనీ ఉపాధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి మధన్ మోహన్ కాలనీ వాసులు ఫణిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డా

## సానిటరీ ఇన్స్పెక్టర్ కె.జానకి

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ సానిటరీ ఇన్స్పెక్టర్ కె.జానకి ఏసీబి వలలో లో చిక్కుకున్నారు. ఈ మేరకు బుధవారం మధ్యాహ్నం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ సానిటరీ ఇన్స్పెక్టర్ కె. జానకి ఇతరత్రా సప్లై చేసే కాంట్రాక్టర్ ఎన్ శ్రీరాములు నుండి రూపాయలు 20,000 వేలు లంచం తీసుకుంటూ ఉండగా అడిషనల్ ఎస్ పి ఎస్. సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. మున్సిపాలిటీ అవుట్సోర్సింగ్ ఉద్యోగి సరోజ ద్వారా ఇరవైవేల రూపాయల డబ్బులు తీసుకుంటుండగా పట్టుకున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.అనంతరం అరెస్ట్ చేసి ప్రత్యేక ఏ సి బి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు.కేసువిచారణలో ఉన్నది.

# వచ్చేఎన్నికలలో కాంగ్రెస్ కు ప్రజలే బుద్ధి చెప్తారు



**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ ..రాష్ట్రంలో రైతులకు 24 గంటల కరెంట్ ఉచితంగా అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్కే దక్కిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో రైతులకు సరైన కరెంట్ అందించలేక పంటలు పండక చేసిన అప్పులు తీర్చలేక చాలా మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. మళ్లీ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు మూడు గంటల కరెంట్ అందింస్తుందని, దీంతో గతంలో మాదిరిగా రైతులకు ఆత్మహత్యలే శరణ్యమన్నారు. ఈ కార్యక్రమం లో బీఎంసీ మేయర్ సామల బుచ్చి రెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్, కార్పొరేటర్లు పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ ఇంచార్జ్, సీనియర్ నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ గార్డెన్ ఘటనలో ముగ్గురిపై వేటు

ఎన్టీఆర్ గార్డెన్ లో క్లాక్ రూమ్ నిర్వాహకులు, సెక్యూరిటీ దురుసుగా ప్రవర్తించారని షోషల్ మీడియా(ట్విట్టర్)లో, కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలపై హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ) విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంది. మెట్రోపాలిటన్ కమిషనర్ అర్వింద్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం బుద్ధ పూర్ణిమ ప్రాజెక్ట్ (బిపిపి) ఓఎస్డి చంద్రారెడ్డి ఎన్టీఆర్ గార్డెన్ సందర్శించి ఘటన తీరును విచారించారు. ఈ సందర్భంగా ఘటనపై ట్విట్టర్లో పోస్ట్ చేసిన ఇక్బాల్ హుస్సేన్ తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విచారణ అనంతరం సంఘటనకు బాధ్యురాలిగా గుర్తించిన మహిళ సెక్యూరిటీ సిబ్బంది తో పాటు క్లాక్ రూమ్ లో పనిచేస్తున్న ఇద్దరు వ్యక్తుల్ని తక్షణమే విధుల నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. క్లాక్ రూమ్ నిర్వాహకులకు రూ .2,500లు పెనాల్టీ విధించారు. ఇకపై హెచ్ఎండిఏ పరిధిలో ఉన్న అన్ని పార్కులలో సేవలకు సంబంధించిన ఫీజులపై డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయనున్నారు. ఎన్టీఆర్ గార్డెన్ క్లాక్ రూమ్ ఘటన అంశంలో పర్యవేక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని అసిస్టెంట్ ఎస్టేట్ ఆఫీసర్ ఎస్. శ్రీనివాస్ కు బిపిపి ఓఎస్డి చంద్రారెడ్డి షో కాజ్ నోటీసు జారీ చేశారు.

# మంత్రి కేటీఆర్ కు వినతి పత్రం అందజేసిన మేయర్ సామల



**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ నగర పాలక సంస్థ అభివృద్ధి కొరకు 100 కోట్ల నిధులు మంజూరు కొరకు మేయర్ సామల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవిగౌడ్, కార్పొరేటర్లు, కో అప్షన్ సభ్యుల తో కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి సహకారంతో సెక్రటరియట్ లో పురపాలక శాఖా మంత్రి కే టీ ఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ సానూకూలంగా స్పందించిన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ నిధులతో ప్రధాన రహదారులు మొత్తం పునః నిర్మిస్తామని, చెరువుల సుందరీకరణ పూర్తి చేస్తామని, అవసరమైన చోట సి రోడ్లు, డ్రైనేజిలు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా మేయర్ సామల బుచ్చిరెడ్డి తెలిపారు.

# సొంత నిధులతో విద్యార్థుల యోగక్షేమాలు

**- కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి**







**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగుడా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ క్రాంతికాలనీ లో ఉన్న జడ్. పి.హెచ్.ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి విద్యార్థినివిద్యార్థుల మంచినీటి సదుపాయం కొరకు తన సొంత నిధులు రూ. 50,000 ఖర్చులతో వాటర్ ఫిల్టర్ ఆర్ ఓ ప్లాంట్ ను పునర్నిర్మాణం చేసి విద్యార్థిని విద్యార్థులతో కలిసి ప్రారంభించారు. అనంతరం 200 మంది విద్యార్థులకు ఉచితంగా సొంత ఖర్చులతో బస్సు పాస్ లను కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి ఆర్టీసీ, ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్ ల సమక్షంలో అందించడం జరిగింది.

తదనంతరం ప్రైమరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యకమిటీ సమావేశంలో పాల్గొని పాఠశాల అభివృద్ధి, విద్యార్థిని విద్యార్థుల చదువు, యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూలు, ప్రైమరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కాలనీ పెద్దలు క్రిష్ణ, శివరాజు, తిరుమలేష్, చక్రపాణి, రమేష్, శ్రీనివాస్ చారి, శ్రీనివాస్, యాదగిరి, రవి, పాండు, నాని, వినోద్, డివిజన్ నాయకులు పెద్దలు పాల్గొన్నారు.




సత్యాగ్రహ మౌన దీక్ష కు హాజరైన టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, బాగా భారత ప్రధాని రాహుల్ గాంధీ పై అనర్హత వేటును నిరసిస్తూ ఏఐసిసి ఆదేశాల మేరకు నగరంలోని గాంధీభవన్లో నిర్వహించిన "సత్యాగ్రహ మౌన దీక్షకు హాజరైన టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్", భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల మహేష్ గౌడ్, మాజీ ఎంపీ రాజయ్య, మాజీ పీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, ఘట్కేసర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రె రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతులకుక్షమాపణ చెప్పే వరకు వదిలిపెట్టం

**జయభేరి, ఉప్పల్ :**



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు, రైతులకు మూడు గంటల కరెంటు చాలు అని వ్యాఖ్యానించిన రేవంత్ రెడ్డి మాటలకు నిరసనగా నేడు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వార్డు కార్యాలయం వద్ద రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. అనంతరం కార్పొరేటర్ గారు మాట్లాడుతూ రేవంత్ వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని తెలంగాణ రైతులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. 14 సంవత్సరాలు కొట్లాడి పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. రైతే రాజుగా భావించిన కెసిఆర్ ప్రభుత్వంలో అన్నదాతకు అండగా నిలవాలని ఉచితంగా 24 గంటల పాటు విద్యుత్ ను సరఫరా చేస్తుంటే, కేవలం మూడు గంటల విద్యుత్తు సరిపోతుందని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అనడం రైతన్నలపై ఆయనకున్న మమకారం అర్థమవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక ఆలోచన విధానాలకు నిదర్శనంగా రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు నిలుస్తాయని అన్నారు. తెలంగాణ రైతాంగ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస పార్టీ సీనియర్ నాయకులు బాన్నల ప్రవీణ్ ముదిరాజ్ ,ఏదుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్, యాదగిరి, రామానుజం, ఆటో శ్రీనివాస్, పోచయ్య, నారాయణ రెడ్డి, ముద్ధం శ్రీనివాస్, బింగి శ్రీనివాస్, ఉపేందర్, సుధాకర్, రవీందర్ గౌడ్, ఎండి షఫీ, ఫోటో బాలు, రమేష్, నర్సింగ్ నేత, హనీఫ్ బాయ్, మహ్మద్ గౌస్, షఫీ, రామ్ రెడ్డి, జిల్లాల ప్రవీణ్, శ్యామ్, శ్రీకాంత్, బీరప్ప గడ్డ బాలు, సుభద్ర, సైనజ్, సరిత, అండాలు, సత్యవతి, ఉమా, అంజలి తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత జయభేరి jayabheridaily.com

## ఫ్లైఓవర్ పనులు పూర్తి చేయకపోవడం నీ చేతగానితనం



**జయభేరి, ఘట్కేసర్:**
మంత్రి మల్లారెడ్డి నీవు ఎంపీగా ఐదు సంవత్సరాలు, ఐదు సంవత్సరాల మంత్రిగా ఉన్నావు కానీ ఘట్కేసర్ కొండాపూర్ ఫ్లైఓవర్ పనులు పూర్తికాలేకపోవడానికి కారణం నీ చేతగాని తనమేనని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ గారు అన్నారు. ఘట్కేసర్ కొండాపూర్ ఫ్లైఓవర్ పనుల్లో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగాడుతూ ఘట్కేసర్ ఆర్యవైశ్య మహాసభ ఫంక్షన్ హాల్లో ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి కాంగ్రెస్ పార్టీ తరఫున టీపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ గారు మాట్లాడుతూ హైదరాబాదు నగరంలో నూతన ఫ్లై ఓవర్లా నిర్మాణం కోసం స్థానిక ఎమ్మెల్యేలు పోటీపడి పనిచేస్తుంటే పది సంవత్సరాలుగా పదవులు అనుభవిస్తున్న నీవు ఒక్క ఫ్లైఓవర్ పని కూడా పూర్తి చేయకపోవడం మీ చేతగాని తనానికి నిదర్శనమన్నారు. బడుగు, బలహీన నిరుపేద వర్గాలకు చెందిన విద్యార్థులు అత్యధికంగా ఉండే ఈ ప్రాంతంలో ప్రభుత్వ కాలేజీలను ఏర్పాటు చేయకుండా చదివితే నీ కాలేజీలో చదవాలనే విధంగా వ్యాపార ధోరణిలో పాలన చేస్తూ నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించావన్నారు. ప్రతి పేదవాడికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇస్తామని గద్దెనెక్కిన ప్రభుత్వం 2001లో ఇచ్చిన పట్టాలకే ఇంకా పొజిషన్ ఇవ్వకపోవడం మీ సుపరిపాలనకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో టీజేఎస్ అధ్యక్షులు, రాజకీయ జేఏసీ కన్వీనర్ ప్రొఫెసర్ కోదండరాం, మేడ్చల్ నియోజకవర్గం బీబ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, గణపురం సర్పంచ్ గోపాల్ రెడ్డి, అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాలు యాదవ్, ఘట్కేసర్ మండల్ అధ్యక్షుడు కర్రె రాజేష్, ఘట్కేసర్ మండల్ ఉపాధ్యక్షులు పొటేలు వెంకట్రెడ్డి, ఉల్లి ఆంజనేయులు యాదవ్, ఔషపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామెల్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు నిరసన..!



**జయభేరి, మేడిపల్లి :**
రైతులకు ఉచిత విద్యుత్ అవసరం లేదని మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కి వ్యతిరేకంగా ఈరోజు ఉప్పల్ డిపో వద్ద పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది...! ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ దర్గ దయాకర్ రెడ్డి గారు 10 డివిజన్ కార్పొరేటర్ సుమలత సత్యనారాయణ గారు మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశగోని శ్రీనివాస్ గౌడ్ గారు మరియు బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు చింతల నర్సింహారెడ్డి గారు ప్రధానకార్యదర్శి పాశం రాజుయాదవ్ గారు మరియు బీసీసెల్ అధ్యక్షుడు దువ్వాక జైహింద్ గౌడ్ ఎస్టీ సెల్ అధ్యక్షులు కే దేవ్ సింగ్ నాయక్ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు విజయకుమార్ విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కృష్ణ చారి 25 డివిజన్ అధ్యక్షులు బొట్టు మంచి సునీల్ ఎస్టి సెల్ కార్యదర్శి శ్రీను నాయక్ గారు టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కార్పొరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తండా శ్రీనివాస్ గౌడు రాజు గౌడ్ యూత్ నాయకులు నవీన్ గౌడ్ సంపత్ లోన్ అనిల్ అబ్బాస్ ఆంజనేయులు పాల్గొనడం జరిగింది.




పీర్జదిగుడా కార్పొరేషన్ పరిధిలో ప్రజలను ఇబ్బందికి గురి చేస్తూ... రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా తమ ఇష్టానుసారంగా మన పీర్జదిగుడా కార్పొరేషన్ పరిధిలో ఇంటి టాక్స్ అధికంగా వసూలు చేస్తున్న విషయం పై మున్సిపల్ ఆఫీసు వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది.

# తెలంగాణ రైతాంగంపై కాంగ్రెస్ కక్ష కట్టింది

- 70 ఏళ్ల పాలనలో రైతులకు కాంగ్రెస్ ద్రోహం చేసింది
- మేడ్చల్ పట్టణంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం



**జయభేరి, మేడిపల్లి :**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేడ్చల్ నియోజకవర్గం మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో బీ ఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి... రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు మల్లారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్ విద్యుత్తు రద్దు చేయాలనీ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు విచక్షణ లేనివి. దేశానికి అన్నం పెట్టేలా తెలంగాణ రైతులు ఎదగాలని 24 గంటల ఉచిత కరెంటు అందించిన ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుంది. కాంగ్రెస్ పాలనలో అప్పుల బాధతో అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్న దుస్థితి ఉండేది. ఇప్పుడు స్వరాష్ట్రం సాధించుకున్న తర్వాత తెలంగాణ రైతులు వ్యవసాయాన్ని పండుగలా చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రైతులకు భరోసగా రైతుబంధు, రైతు బీమా, 24గంటల ఉచిత విద్యుత్తు, కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ ఇంకా మరెన్నో సంక్షేమ పథకాలను అందిస్తూ భారత దేశానికి రోల్ మోడల్ గా నిలిచింది తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం.మొదటినుంచి కాంగ్రెస్ కు రైతులంటేనే చిన్న చూపే, మొన్న ధరణి వద్దన్నారు ఇప్పుడు వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ సరఫరా సరిపోతుందని అంటున్నారు. 5 మినిషాలలో భూమి రిజిస్ట్రేషన్ అవుతున్న ధరణి పోర్టల్ని కూడా వద్దంటున్నారు.
రైతులతో పెట్టుకున్న బీజేపీ ప్రభుత్వమే గద్దె దిగే పరిస్థితి వచ్చింది. దేశానికి వెన్నుముకైనా రైతును రాజు చేయాలని సీఎం కేసీఆర్ రైతుల కోసం మరే రాష్ట్రంలోనూ లేని విధంగా రైతుల సంక్షేమం కోసం 30 వరకు రకరకాల పథకాలను అమలు చేస్తున్నారు.మల్లొకసారి రాబందు మూడు గంటల మాట ఎత్తితే.. రైతుల చేతుల్లో మాడు పగలడం ఖాయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం, తెలంగాణ రైతులంతా ఇదంతా దృష్టిలో పెట్టుకొని వచ్చే ఎన్నికల్లో మూడు గంటల అన్న కాంగ్రెస్ పార్టీని మాడు మాడు చేసి చిత్తుచిత్తుగా ఓడగొట్టి రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పాలి. ఈకార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జవహర్ నగర్ మేయర్ కావ్య,మున్సిపాలిటీ చైర్మన్లు దీపికా నర్సింహా రెడ్డి, ప్రణిత శ్రీకాంత్ గౌడ్, లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి,కొండల్ రెడ్డి, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, కోఅప్షన్ సభ్యులు, మండల మరియు మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఏది రైతు పక్షపాత పార్టీ...?

**జయభేరి, మేడిపల్లి :**
ఉచిత కరెంటుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదు, ఉచితాల పేరుతో విద్యుత్ సంస్థల వద్ద టిఆర్ఎస్ ప్రభుత్వం వసూలు చేసే కమీషన్లకు మా పార్టీ వ్యతిరేకం. రైతు పక్షపాతి అని చెప్పుకుంటున్న టిఆర్ఎస్ ప్రభుత్వం జలయజ్ఞమే ధనయజ్ఞంగా పనిచేస్తుంది తప్పా రైతుల పక్షపాతాన నిలవడం లేదు. కాలేశ్వరం పేరుతో లక్షల ఎకరాలు సస్యశ్యామలం చేస్తున్నామని చెప్పుకునే ప్రభుత్వం, కాలేశ్వరం బ్యాక్ వాటర్, ముంపు ప్రాంతాల ప్రజల రైతులకు అందించిన నష్టపరిహారం ఎంతో ప్రజలకు తెలపాలి. తమ సమస్యలను ప్రభుత్వానికి చెప్పుకునేందుకు వచ్చిన రైతులకు బేడీలు వేసి కోర్టుల తిర్చడమేనా రైతు పక్షపాతి అని చెప్పుకునే టీఆర్ఎస్ ప్రభుత్వం చేసే పని. రైతు పక్షపాతి కాంగ్రెస్ పార్టీ యేనని నేను సగర్వంగా చెప్పుకోగలం. ఎందుకంటే 24 గంటల ఉచిత విద్యుత్ ను ప్రవేశపెట్టింది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీయే. అదేవిధంగా ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ పార్టీయే తప్పా బిఆర్ఎస్ ప్రభుత్వం కాదు. రాష్ట్రంలోని 95% ఉన్న చిన్న, సన్న కారు రైతులను దృష్టిలో ఉంచుకొని ఎకరానికి గంట చొప్పున 8 ఎకరాలకు ఎనిమిది గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని చెప్పిన మా నాయకులు పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి గారి వ్యాఖ్యలను వక్రీకరిస్తూ టిఆర్ఎస్ ప్రభుత్వం సబ్ స్టేషన్ల ముందు ధర్నా పేరుతో నీచ రాజకీయాలకు తెర లేపడం సిగ్గుచేటు. మా నాయకులు, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వం, అనర్హత వేటుపై కేంద్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా ఏఐసీసీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న సత్యాగ్రహ దీక్షను నీరుగార్చాలనే బిఆర్ఎస్ ప్రభుత్వం బిజెపి పార్టీకి బీ టీమ్ గా పనిచేస్తుందనడానికి ఆ పార్టీ దొంగ నాటకాలే సాక్ష్యం. ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ప్రజలు బీజేపీ, బిఆర్ఎస్ నాయకుల కుట్రలు, కుతంత్రాలను గుర్తించి రైతు పక్షపాతి అయిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతున్నాను.

## కోరిన కోర్కెలు తీర్చే తల్లి సీతాల దేవి



**జయభేరి, మేడిపల్లి :**
తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయలలో భాగంగా బంజారా సమాజం ఎంతో పవిత్రతో జరుపుకునే మొదటి పండుగ సీత్ల పండుగ... సంత్ సేవాలాల్ బంజారా వెల్ఫేర్ అస్సోసియేషన్ ఆధ్వర్యంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ సుభాష్ నాయక్ సమక్షంలో 'సీత్ల భవాని పండుగ' అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... గిరిజనులు సంప్రదాయం ప్రకారం.. ఆషాఢ మాసంలో తొలకరి విత్తనాలు వేసిన తర్వాత సీతాల భవాని పండుగ జరుపుకుంటారు. పంటలు పుష్కలంగా పండాలని, పశు సంపద పెరగాలని, అటవీ సంపద పెరగాలని,ఎవరూ రోగాల బారిన పడకుండా... అందరూ బాగుండాలని జరుపుకునే ఈ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. కార్పొరేటర్ సుభాష్ నాయక్ మాట్లాడుతూ... కోరిన కోర్కెలు తీర్చే తల్లి సీతాల దేవి పండుగను ప్రతియేట ఐక్యమత్యంతో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించి మంచి పంటలు పండి రైతులకు మంచి దిగుబడి వచ్చే విధంగా అమ్మవారిని కోరుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, పోచారం డిప్యూటీ మేయర్ రెడ్యానాయక్, బోడుప్పల్ కార్పొరేటర్ సుమన్ నాయక్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, ప్రెసిడెంట్ సక్కునాయక్, ప్రవీణ్ రాథోడ్, లింగు నాయక్, కమిటీ సభ్యులు, బంజారా పెద్దలు రాంకోటి నాయక్, సురేష్ నాయక్, రాజన్న నాయక్, టిక్యా నాయక్, డీస్ నాయక్, బద్రు నాయక్, దేవిసింగ్ నాయక్, మనిరామ్ నాయక్, బంజారా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






ఎట్టకేలకు సిద్దిపేటకు కూడా రైలు... కాంగ్రెస్ పార్టీ హయాంలో అది అరచేతిలో ఓ స్వర్గం(అదో కల) మాత్రమే... కానీ నేడు బీజేపీ & భారాస పార్టీల సమిష్టి కృషితో నేటికది సాకరమైంది. మెదక్ లోకసభ నియోజకవర్గం నుండి నాడు ఇందిరా గాంధీ లోకసభకు ఎన్నికకైనప్పుడు ఈ కాంగ్రెసోళ్ళు ఇక మెదక్, సిద్దిపేటలకు రైలు వచ్చేసిట్టే అన్నట్టుగా అదరగొట్టారు. కానీ ఆ రైలు వచ్చిందీ లేదు... సచ్చిందీ లేదు... అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుండుంటే మాత్రం ఇంకో 100 ఏళ్లయిన ఈ రైలు వచ్చేది కాదు.

### ఎక్స్‌ట్రా ఆర్డినరీగా చేయాలనుకున్నాను

# ఎందుకంటే కేసీఆర్ మనువడ్ని కదా..



**జయభేరి, హైదరాబాద్ :**

గౌలిదొడ్డిలోని కేశవనగర్ ప్రభుత్వ పాఠశాలను తొలిసారి సందర్శించినప్పుడు కళ్లల్లో నీళ్లు వచ్చాయని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ తనయుడు కల్వకుంట్ల హిమాన్షు పేర్కొన్నారు. అప్పుడే అందరిలా కాకుండా ఎక్స్‌ట్రా ఆర్డినరీగా చేయాలనుకున్నాను. ఎందుకంటే కేసీఆర్ మనువడ్ని కదా.. ఏదైనా నార్మల్‌గా చేసే అలవాటు లేదని హిమాన్షు పేర్కొన్నారు. కల్వకుంట్ల హిమాన్షు దాదాపు కోటి రూపాయల నిధులు సేకరించి సర్కారు బడికి జీవం పోశారు. అధునాతన హంగులతో తీర్చిదిద్దిన ఈ బడిని హిమాన్షు పుట్టిన రోజు సందర్భంగా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హిమాన్షు మాట్లాడుతూ.. పబ్లిక్‌లో మాట్లాడటం ఇది ఫస్ట్ టైం. కొంచెం నర్వస్‌గా ఉన్నప్పటికీ.. నా ఫ్యామిలీ మెంబర్స్ ముందు మాట్లాడుతున్నట్లుంది. ఈ రెండేండ్ల కాలంలో 20 నుంచి 30 సార్లు స్కూల్‌ను విజిట్ చేశాను. రాత్రి సమయాల్లో వచ్చి కూడా పనులను పర్యవేక్షించాను. 2022లో క్లాస్ ప్రెసిడెంట్ అయినప్పుడు ఈ స్కూల్‌ను మా క్లాస్ కోఆర్డినేటర్ సూచనతో విజిట్ చేశాను. అందరిలా కాకుండా.. ఎక్స్‌ట్రా ఆర్డినరీగా చేయాలనుకున్నాను. ఎందుకంటే కేసీఆర్ మనువడ్ని కదా.. ఏదైనా నార్మల్‌గా చేసే అలవాటు లేదు. స్కూల్‌కు చుట్టూ గోడలు కట్టి గేట్లు ఏర్పాటు చేయాలని మా క్లాస్ కోఆర్డినేటర్ సూచించారు. అలా స్కూల్‌ను విజిట్ చేసిన తర్వాత ఇక్కడున్న పరిస్థితులను చూసి చలించిపోయాం. డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలనుకున్నాం. క్లాస్ రూమ్స్‌లో తినేసరికి ఆ స్మెల్‌కి పురుగులు జమవుతున్నాయి. తొలిసారిగా స్కూల్‌కు వచ్చినప్పుడు 10 వేల మొక్కలు నాటాం. ఈ కార్యక్రమంతో సంతృప్తి లేదు. చెట్లు పెట్టే కార్యక్రమం ఎవరైనా చేస్తారు.. మనం కొత్తగా చేయాలని చెప్పాను. స్కూల్‌కే ఒక పేరు తేవాలనుకున్నాం. క్లాస్ రికార్డులో బెంచ్ మార్క్ సెట్ చేయాలని నిర్ణయించుకున్నాం. స్కూల్ కండీషన్ చూసిన తర్వాత ఆ బాధను మాటల్లో చెప్పుకోలేకపోయాం. కళ్లల్లోకి నీళ్లు వచ్చాయి. ఆడపిల్లలకు సరైన బాత్రూమ్స్ లేకుండే. రాళ్ల మధ్యలో పిల్లలు ఆడుకుంటున్నారు. నేను వచ్చిన రోజే ఓ పిల్లాడు మెట్లపై నుంచి జారిపడి దెబ్బ తగిలించుకున్నాడు. ఆ పరిస్థితిని చూసిన తర్వాత అన్ని క్లాస్ రూమ్స్ తిరిగాం. ఫర్నీచర్‌ను పరిశీలించాం. హెడ్ మాస్టర్ రూమ్‌లోనే క్లాస్ రూం, స్టోర్ రూమ్‌ను చూసి షాకయ్యాను. ఇలా చూడడం నాకు కొత్త. మొత్తానికి రూ. 40 లక్షలు ఫండ్ వసూలు చేశాం. సీఎస్ఆర్ ఫండ్ కూడా కంట్రిబ్యూట్ చేశారు. పేదరికాన్ని అరికట్టే ఉపాయం చదువుకున్న సమాజానికి ఉంటుందని మా తాత ఎప్పుడూ చెప్పేవారు. నా చదువులో గ్రేడ్ తగ్గినా.. వంద మందికి మంచి చేసే అవకాశం ఉంటే చేయాలని నాన్న కూడా చెప్పారు. మా తాత ప్రేరణ, మా నాన్న ఆశీస్సులతో ఈ స్కూల్‌లో చాలా కార్యక్రమాలు చేశాం. ఈ స్కూల్లో చదివే పిల్లలందరూ పేదవారు. కూలీ పనులు చేసుకునే కుటుంబాలకు చెందినవారే. ఈ స్కూల్ పిల్లల్లో ఫ్యూచర్‌లో ఇంజినీర్లను, డాక్టర్లను, లాయర్లను చూడాలి. మీలో పొలిటిషీయన్లను చూడాలి. మీరంతా చాలా ఎదగాలని కోరుకుంటున్నాను. మా విజన్‌ను కంటిన్యూ చేయండి. భవిష్యత్‌లో కూడా తప్పకుండా అండగా ఉంటాం అని హిమాన్షు స్పష్టం చేశారు.

# ఈ చీర ధర అక్షరాలా 21లక్షలు

**జయభేరి :**

ఆడవారికి ఇంటినిండా చీరలు ఉన్న కాని వాటిపై మక్కువ తగ్గదు.. ఇంకా కొత్త, కొత్త డిజైన్లు కావాలని తెగ ఆరాటపడుతుంటారు. తన భర్త నుంచి అతివలు కోరుకునే వాటిలో చీర ముందు వరుసలో ఉంటుంది. పండగలొచ్చినా, పంక్షన్లు వచ్చినా ముందుకొనెది చీరలే. అలాంటి వారికి ఇప్పుడు చూపించే చీర ధర తెలిస్తే అవాక్కవ్వాల్సిందే. ఆ చీరలు అమ్మే దుకాణాల పరిసరాలకు కూడా భార్యలను తీసుకెళ్లేందుకు భయపడతారు. ఎందుకంటే ఆ చీర ధర అక్షరాలా ఇరవై ఒక్క లక్షల రూపాయలు మరి. ఆ చీర విశేషాలు మీకోసం. లఖ్‌నవూలో ఒక వస్త్ర దుకాణానికి వెళ్లే మహిళలకు అక్కడ ఉన్న ఇరవై ఒక్క లక్షల రూపాయల చీర మతి పోగొట్టేస్తుందట. వస్త్రం, తయారీ విధానం, కుట్లు వంటి వాటి వల్ల దీనికి ఇంత ధర పలుకుతున్నట్లు వస్త్ర వ్యాపారి తెలిపారు. దీన్ని తయారు చేసేందుకు 2 ఏళ్లు పట్టిందని పేర్కొన్నారు. స్ఫటికాలతో అందంగా అలంకరించిన ఈ చీరకు షిఫాన్, చికంకారీ కుట్లే ప్రత్యేక ఆకర్షణ అని వెల్లడించారు. "ఈ చీర చాలా ఖరీదైనది ఎందుకంటే దాదాపు పదిహేను రకాల కుట్లు వేసి దీన్ని తయారు చేశాం. సాధారణంగా చికంకారీలో ముప్పై రెండు కుట్లు ఉంటాయి. కానీ ఇందులో వేసిన ప్రత్యేక కుట్ల గురించి అందరికీ తెలిసి ఉండదు. దీనికి కుట్లు వేసేందుకే చాలా సమయం పడుతుంది. ఆ సమయమే ఈ చీర ఇంతటి భారీ ధర పలికేలా చేస్తుంది.




# నిమ్స్‌లో అందుబాటులోకి రోబోటిక్ సర్జరీలు

## కోత లేకుండానే ఆపరేషన్లు

**జయభేరి, హైదరాబాద్**

నిమ్స్ ఆస్పత్రిలో రోబోటిక్ సర్జరీ సేవలు అందుబాటులోకి వచ్చాయి. కేవలం ప్రైవేట్ కే పరిమితం అనుకునే టెక్నాలజీ తో కూడుకున్న ఈ రోబోటిక్ సర్జరీ ఇప్పుడు ఉచితంగా నిమ్స్ లో అందుబాటులో ఉంది.దాదాపు రూ.35 కోట్లతో ఈ పరికరాలను తీసుకొచ్చారు. అయితే ఈ రోబోటిక్ సర్జరీ ద్వారా అనేక లాభాలు ఉన్నాయి.ఎద్దైనా ఆపరేషన్ చేసేప్పుడు కోత అవసరం లేకుండా చిన్నగా 4రంధ్రాల ద్వారా ఆపరేషన్ పూర్తి అవుతుంది.పేషెంట్ కి ఆపరేషన్ టైం లో రక్తం కూడా అవసరం లేదు. ఈ రోబో చేసే ఆపరేషన్‌లో ఖచ్చితత్వం,సక్సెస్ రేట్ కూడా ఎక్కువే అంటున్నారు వైద్యులు. అయితే రోబోటిక్ సర్జరీలో కేవలం నాలుగు రంధ్రాలే వేయడం జరుగుతుంది. ఒక కెమెరా, లైట్ తో సహా పరికరాలుంటాయి. ఇవన్ని సర్జరీ చేసే వైద్యుడి నియంత్రణలోనే ఉంటాయి. కాబట్టి ఏ ప్రదేశాన్ని వైద్యుడు స్పష్టంగా చూడాలనుకుంటే దాన్నే చూడగలుగుతారు.దీంతో ఆపరేషన్ లో ఖచ్చితత్వం పెరుగుతుంది.ఈ రోబో సర్జరీ యంత్రంతో ఆపరేషన్ టైం లో పేషెంట్



దగ్గర ఎవరు లేకుండా కన్సోల్ ఆపరేట్ చేస్తూ ఆపరేషన్ పూర్తి చేయవచ్చు. ఈ రోబోటిక్ ఆపరేషన్ థియేటర్‌లో పేషెంట్ కన్సోల్,సర్జన్ కన్సోల్‌లు రెండు, ఆపరేషన్ పరికరాల్లో ఉన్న కెమెరా వ్యూ కోసం ఒక మానిటర్ ఉంటాయి. ఇందులో ఉపయోగించే కెమెరా 16రెట్లు మాగ్నిఫై చేసి చూడ



గలిగే అవకాశం ఉంటుంది.దీంతో చిన్న సమస్య అయినా సర్జన్ కనిపెట్టడానికి వీలు ఉంటుంది. యూరినరీ బ్లాడర్, రెక్టమ్ క్యాన్సర్ తో పాటు ఎన్నో సర్జరీలు రోబో తో చేయవచ్చు. ముందుగా పేషెంట్ కి ఏ సర్జరీ చేయాలనుకున్నామో ఆ డిటైల్స్ ముందుగా రోబో కి ఇచ్చిన తర్వాత సర్జన్ పేషెంట్ నుంచి దూరంగా జరుగుతారు. ఆ తర్వాత సర్జన్ కన్సోల్ నుంచి ఆపరేషన్ చేస్తారు.



# మధ్యాహ్న భోజన కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి

**జయభేరి, ఘట్కేసర్:**

మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి జ్ఞానోదయం కల్పించాలని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి ఎన్ సబితా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం ఘట్కేసర్ లోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు ఆయనకు పూలదండ ఏసిన అనంతరం సబిత మాట్లాడుతూ నెలల తరబడి బిల్లులు పెండింగ్ లో ఉండడం వల్ల అప్పులు చేసి వంటలు వండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ మధ్యాహ్నం భోజన పథకం యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో చలో కలెక్టర్ కు కార్మికులు తరలి వెళ్లారు.
ఆమె మాట్లాడుతూ... 2022 మార్చి 15న ముఖ్యమంత్రి అసెంబ్లీలో మధ్యాహ్న భోజన కార్మికులకు 2000 రూపాయలు పెంచుతున్నట్లు ప్రకటించారని ఆ జీవో ఇవ్వడానికి ఎందుకు జాప్యం చేస్తున్నారని విమర్శించారు యూనియన్ ఏడాది కాలం పోరాడిన ఫలితంగా 2023 ఫిబ్రవరి 3న జీవో ఎంఎస్ నెం 8 విడుదల చేసిందన్నారు. పెంచిన వేతనాలుఎప్పటి నుండి అమలు చేస్తారనేది స్పష్టం చేయాలన్నారు. నాటి నుండి ఏరియర్స్ తో సహ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మధ్యాహ్న భోజన నిర్వహణకు కేటాయింపులే తక్కువగా ఉండగా ప్రతి సంవత్సరం బడ్జెట్ పెంచకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొతలు విధిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం కార్మికుల యూనియన్ అధ్యక్షులు, శ్రీను పుష్పజ్యోతి రజిత,ధనలక్ష్మి లావణ్య మంజుల,హేమలత నర్సమ్మ ప్రేమలత, సంతోష, బాలమణి, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.




# టమాట ధరలు తగ్గేలా కేంద్రం చర్యలు

**జయభేరి, న్యూఢిల్లీ**

దేశంలో టమాట ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. కొన్ని వారాలుగా టమాట ధర రూ. 100కు పైనే ఉంది. కొన్నిచోట్ల రూ. 200 మార్కును కూడా చేరుకుంది. ఈ క్రమంలో టమాట ధరల నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం చర్యలను ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్రల నుంచి టమాటా కొనుగోలు చేసి.. టమాటా ధరలు ఎక్కువగా నమోదైన ప్రాంతాల్లో పంపిణీ చేయాలని జాతీయ వ్యవసాయ సహకార మార్కెటింగ్ సమాఖ్య, జాతీయ సహకార వినియోగదారుల సమాఖ్యలను వినియోగదారుల వ్యవహారాల శాఖన కేంద్రం కోరింది. తాజా స్టాక్‌లతో శుక్రవారం నాటికి ఢిల్లీఎన్‌సీఆర్‌లోని వినియోగదారులకు టమాటలు తగ్గింపు ధరలకు అందుబాటులో ఉంటాయని ప్రభుత్వ ప్రకటన పేర్కొంది. ప్రస్తుతం గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ నుంచి టమాట సరఫరాలు వస్తున్నాయని ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుతం గుజరాత్, మధ్యప్రదేశ్, మరికొన్ని రాష్ట్రాల్లోని మార్కెట్‌లకు సరఫరాలు ఎక్కువగా మహారాష్ట్ర నుంచి వస్తుంది. ముఖ్యంగా సతారా, నారాయణంగావ్, నాసిక్ నుంచి వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని మదనపల్లె (చిత్తూరు)కి కూడా సహేతుకమైన పరిమాణంలో సరఫరా కొనసాగుతుంది. ఢిల్లీ, సమీప నగరాలకు హిమాచల్ ప్రదేశ్ , కర్ణాటక నుండి స్టాక్స్ అందుతున్నాయి. త్వరలో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ నుంచి కొత్త పంటలు వచ్చే అవకాశం ఉంది. దీంతో ధరలు సమీప భవిష్యత్తులో తగ్గుతాయని అంచనా వేయబడిందని ప్రభుత్వం తెలిపింది.

# ఒకే కేంద్రంలో పరీక్ష రాసిన ఏడుగురు టాపర్లు



**జయభేరి, మధ్యప్రదేశ్**

మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఒక నియామక పరీక్షలో ఏడుగురు టాపర్లుగా నిలిచారు. వీరంతా ఒకే కేంద్రంలో పరీక్ష రాయడం పలు అనుమానాలకు తావిస్తోంది. పైగా అది స్థానిక భాజపా ఎమ్మెల్యేకు చెందిన కళాశాల కావడంతో మరింత వివాదాస్పదమైంది. మధ్యప్రదేశ్‌లో ఇటీవల గ్రూప్ 2, గ్రూప్ 4 పట్వారీ పరీక్ష జరగగా వాటి ఫలితాలను జూన్ 30వ తేదీన విడుదల చేశారు. ఆ తర్వాత మూడు రోజులకు ఈ పరీక్షలో టాపర్లుగా నిలిచిన 10 మంది జాబితాను విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 9.78లక్షల మంది ఈ పరీక్షకు హాజరయ్యారు. ఈ ఫలితాల్లో టాపర్లుగా నిలిచిన 10 మందిలో ఏడుగురు ఒకే కేంద్రంలో పరీక్ష రాసినట్లు తెలిసింది. వీరంతా గ్వాలియర్ లోని ఎన్ఆర్ఐ కాలేజీలో ఈ పరీక్ష రాసినట్లు తెలిసింది. టాపర్లుగా నిలిచిన వారి రోల్ నంబర్లు 2488 7991 నుంచి 2488 9693 మధ్యే ఉన్నాయి. అంటే ఒకే చోట పరీక్ష రాసిన దాదాపు 1700 మంది అభ్యర్థుల్లో ఏడుగురు టాప్ 10 జాబితాలో నిలిచారు. మరో విషయమేంటంటే.. ఈ టాపర్లు జవాబు పత్రంలో హిందీలో సంతకం చేసి.. పరీక్ష మాత్రం ఆంగ్లంలో రాసినట్లు తెలిసిందని పలు మీడియా కథనాలు వెల్లడించాయి. దీంతో ఈ పరీక్ష నిర్వహణపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు టాపర్లు రాసిన పరీక్షా కేంద్రం భాజపా ఎమ్మెల్యే సంజీవ్ కుశ్వాహాకు చెందినదిగా తెలుస్తోంది. దీంతో ఇది రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది. భాజపా హయాంలో మరోసారి వ్యాపమ్ కుంభకోణం జరిగిందని ప్రతిపక్ష కాంగ్రెస్ ఆరోపించింది. పట్వారీ పరీక్షను రద్దు చేసి.. మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తోంది. ఈ ఆరోపణలను ఎమ్మెల్యే సంజీవ్, తీవ్రంగా ఖండించారు. ఎన్నికల ముందు కావాలనే ఇలాంటి దుష్ప్రచారం చేస్తున్నారని అంటున్నారు. దీనిపై మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి.


ప్రభాత jayabheridaily.com
జయభేరి



# టమాట రైతు రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హత్య

ఏపీలో దారుణం చోటు చేసుకుంది. ఓ టమాట రైతును దుండగులు కిరాతకంగా హత్య చేశారు. చిత్తూరు జిల్లా మదనపల్లికి చెందిన టమాట రైతు రాజారెడ్డిని రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అడ్డగించి హత్య చేశారు. వ్యవసాయంతో పాటు పాడి పశువులపై ఆదారపడ్డ రైతు రాజారెడ్డి మంగళవారం రాత్రి 20 లీటర్ల పాలను పక్కనున్న గ్రామంలో పోసి బైక్‌పై తిరిగి పయనమయ్యాడు. మార్గమధ్యలో దుండగులు బైక్‌ను ఆపి అతడి నోట్లో గుడ్డలు కుక్కి, చేతులు, కాళ్లు కట్టేసి హత్యచేసి పారిపోయారు. రాజారెడ్డికి గ్రామంలో ఉన్న 20 ఎకరాల పొలంలో నాలుగు ఎకరాల్లో టమాటను పండిస్తున్నాడు. ఇటీవల టమాట ధర విపరీతంగా పెరిగిపోవడంతో టమాట అధిక ధరకు పలుకుతుంది. ఈ నేపథ్యంలో రాజారెడ్డి తన పొలంలో పండిన పంటను ప్రతి రోజు మదనపల్లి మార్కెట్‌కు తరలించి విక్రయించి వస్తున్నాడు. టమాట విక్రయం వల్ల అధిక డబ్బు వస్తుండడంతో అతడిని దారికాచి హత్యచేసి ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రాజారెడ్డి హత్యను అన్ని కోణాల నుంచి దర్యాప్తు చేస్తున్నామని మదనపల్లి డీఎస్పీ కేశవ్ తెలిపారు. మృతుడి వద్ద విక్రయించిన టమాట బిల్లులు కూడా ఉన్నాయని వివరించారు. హత్య జరిగిన స్థలంలో సెల్ టవర్‌సిగ్నల్స్ ఆధారంగా కూడా నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తామని ఆయన వెల్లడించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

## ఒకే తాడుకు ఉరేసుకుని.. దుబ్బాకలో మైనర్ ప్రేమజంట ఆత్మహత్య..




సిద్దిపేట జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. దుబ్బాక మండలం లచ్చపేటలో ఓ ప్రేమ జంట బలవన్మరణానికి పాల్పడింది. కులాలు వేరుకావడంతో తమ ప్రేమకు పెద్దలు ఒప్పుకోరని మనస్తాపం చెందిన వాళ్లు ఇంట్లో ఉరివేసుకున్నట్లు సమాచారం.
వివరాల్లోకి వెళ్తే.. దుబ్బాకలోని ఓ ప్రైవేటు కళాశాలలో నేహా ఇంటర్ ఫస్టియర్ చదువుతోంది. అదే కాలేజీలో లచ్చపేటకు చెందిన భగీరథ్ సెకండియర్ చదువుతున్నాడు. వీళ్లిద్దరూ కొంతకాలంగా ప్రేమించుకున్నారు. ఈ క్రమంలో బుధవారం భగీరథ్‌కు చెందిన ఓ ఇంట్లో ఇద్దరూ ఒకే తాడుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇది గుర్తించిన భగీరథ్ కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలిని పరిశీలించిన పోలీసులు.. మృతదేహాలను దుబ్బాక ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలిలో ఓ లేఖ లభ్యమైనట్లు సమాచారం. కాగా, తమ కులాలు వేరుకావడంతో పెద్దలు తమ ప్రేమను అంగీకరించరని ప్రేమికులు ఆత్మహత్య చేసుకున్నట్లుగా చెప్పుకుంటున్నారు. దీని గురించి క్లారిటీ రావాల్సి ఉంది.

## ఓ ఫ్లైఓవర్ వద్ద మహిళ శరీర భాగాలు



దేశ రాజధాని ఢిల్లీ లో మరో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఏడాది క్రితం దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన శ్రద్ధా వాకర్ హత్య ఘటన గుర్తుండే ఉంటుంది. ఆ తరహాలో తాజాగా మరో యువతి హత్యకు గురైంది. ఈస్ట్ ఢిల్లీ ప్రాంతంలోని గీత కాలనీలో గల ఓ ఫ్లై ఓవర్ వద్ద చల్లాచెదురుగా పడి ఉన్న మహిళ శరీర భాగాలను స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఈ ఉదయం 9.15 గంటల ప్రాంతంలో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు ఫ్లై ఓవర్ పరిసరాల్లో మహిళ శరీర భాగాలను స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన శరీర భాగాల కోసం ఫ్లై ఓవర్ సమీపంలోని అటీవీ ప్రాంతంలో పోలీసులు గాలిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కాసోల్‌లో చిక్కుకున్న మంది టూరిస్టుల తరలింపు

కులు జిల్లాలోని కాసోల్ ప్రాంతంలో చిక్కుకున్న సుమారు 2000 మంది టూరిస్టులను రక్షించారు. వాళ్లను సురక్షిత ప్రదేశానికి తరలించినట్లు హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్విందర్ సింగ్ సుకు తెలిపారు. కులుమనాలీ రోడ్డును మంగళవారం సాయంత్రం తెరిచారు. ఆ రూట్లో సుమారు 2200 వాహనాలు వెళ్లినట్లు తెలిపారు. మనాలీలో ఇంకా అనేక ప్రాంతాల్లో మొబైల్ సిగ్నల్స్ అందుబాటులో లేవు. టూరిస్టులు తమ కుటుంబసభ్యులతో ఫోన్ మాట్లాడలేకపోతున్నారు. మనాలీ లెఫ్ట్ బ్యాంక్ రూట్లో రోడ్డును తెరిచారు. ఇక దక్షిణం వైపున ఉన్న రోడ్డు నది ప్రవాహంలో కొట్టుకుపోయింది. కాసోల్‌బుంతార్ రోడ్డు వైపు కూలిన కొండచరియల్ని తొలగించేందుకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పనిచేస్తున్నాయన్నారు. టూరిస్టు ప్రాంతమైన లాహోల్‌లో చిక్కుకున్న వాహనాలను కూడా తరలించినట్లు సీఎం తెలిపారు. సుమారు 300 వెహికిల్స్ అక్కడ నుంచి వెళ్లినట్లు చెప్పారు. కొండ ప్రాంతాల్లో చిక్కుకున్న వారి సమాచారాన్ని తెలుసుకుని ఫేస్‌బుక్‌లో షేర్ చేస్తున్నట్లు ఏఎస్పీ ఆశిశ్ శర్మ తెలిపారు. ఆహారం, తాగునీరును అందిస్తున్నట్లు చెప్పారు. వరదల వల్ల చిక్కుకుపోయిన టూరిస్టులకు హోటళ్లు, టూరిజయం యూనిట్లు ఉచిత సదుపాయాలు కల్పిస్తున్నాయి. చిక్కుకున్న వారిని రక్షించేందుకు ఆరు హెలికాప్టర్లు రంగంలోకి దిగినట్లు సీఎం తెలిపారు. వరదల వల్ల రాష్ట్రానికి దాదాపు 4 వేల కోట్ల నష్టం వాటిల్లిందన్నారు.

# పరారీ లో నిత్యపెళ్లి కూతురు... జస్ట్ 8 పెళ్లిళ్లేనట!



సాధారణంగా నిత్య పెళ్లి కొడు కు అనే మాటలకు న్యాయం చేసే పురుషుల వ్యవహారాలు తెరపైకి వస్తుంటాయని అంటుంటారు కానీ.. ఈ మధ్యకాలం లో నిత్య పెళ్లి కూతుర్ల వ్యవహారాలు కూడా చెదురుమదురుగా వస్తున్నాయి. వీటినే కొంతమంది హనీ ట్రాప్ అని కూడా వ్యవహరిస్తుంటారు! ఈ సమయం లో ఒక నిత్యపెళ్లి కూతురు వ్యవహారం తెరపైకి వచ్చింది! అవును... ఒకరికి తెలియకుండా మరొకరిని ఆకర్షించడం అనంతరం పెండ్లి చేసుకోవడం.. వారితో కొద్ది నెలల పాటు కాపురం చేయడం.. సమయం చూసుకుని ఇంట్లోని డబ్బులూ బంగారం తీసుకుని ఉడాయించడ! కొన్నేళ్లుగా ఓ నిత్య పెళ్లికూతురు నడుపుతున్న వ్యవహారం ఇదేనన్ని తెలుస్తుంది. తాజాగా ఆ నిత్య పెళ్లికూతురు బారిన పడిన ఓ బాధితుడి ఫిర్యాదు తో పోలీసులు ఆ కీలేడీ గుట్టు రట్టు చేశారని అంటున్నారు. అవును... తన మాయమాటల తో గాలం వేయడం ఆ యువతికి వెన్నతో పెట్టిన విద్య అంట. ఆ విద్యలో మరింత రాటుదేలిందో ఏమో కానీ... ఆన్ లైన్ లో కాస్త డబ్బున్న వారిని లైన్ లో పెట్టడం.. మురిపించడం.. మైమరిపించడం చేస్తుందంట. పైగా ఆ వ్యవహారాన్ని ప్రేమ పేరు వరకూ ఆపదంట... పెళ్లి వరకూ తెచ్చేస్తుందంట. ఇలా చేసిన ఒక లేటెస్ట్ వ్యవహారం పై ఫిర్యాదు వెల్లడంతో ఈ యువతి గుట్టు రట్టయ్యింది! పోలీసులు చెబుతున్న వివరాల ప్రకారం.. తమిళనాడు లోని సేలం జిల్లా తారమంగళాని కి చెందిన ఫైనాన్షియర్ మూర్తికి.. ఇన్ స్టాగ్రామ్ లో ఒక యువతి తో పరిచయం ఏర్పడిందట. తర్వాత ఇద్దరూ ప్రేమించుకు ని.. ఈ ఏడాది మార్చి 30న వివాహం చేసుకున్నారట. వివాహమైన కొన్ని రోజులకే వారిద్దరి మధ్య గొడవలు ప్రారంభమయ్యాయట. ఈ నేపథ్యం లో ఆ యువతి ఈ నెల 4న ఇంట్లో ఉన్న రూ.1.5 లక్షల నగదు 5 సవర్ల బంగారు నగలతో అదృశ్యమైందంట. దీంతో ఆ యువతి భర్త మూర్తి పోలీసుల కు ఫిర్యాదు చేశాడంట. దీంతో దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు... నీలగిరి జిల్లా గూడలూర్ కు చెందిన యువతిగా ఆమెను గుర్తించడంతోపాటు... సోషల్ మీడియా సైట్లలో నకిలీ అకౌంట్లు ఓపెన్ చేసి డబ్బున్న మగవారి తో పరిచయం పెంచుకుంటుందని గుర్తించారట. ఆ పరిచయాన్ని ప్రేమగా మారుస్తూ.. తర్వాత వారిని వివాహం చేసుకుంటుందని చెబుతున్నారంట పోలీసులు. ఇలా కొన్ని రోజుల తర్వాత ఇళ్లలో ఉన్న నగదు నగల తో పారిపోతుందని తెలుసుకున్నారట. ఆమె ఇప్పటివరకు కేరళ కర్ణాటక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సుమారు ఎనిమిది మంది ని ఈ రకంగానే వివాహాలు చేసుకున్నట్లు తేలిందని సమాచారం.

# ఆదిపురుష్ బడ్జెట్‌తోనే చంద్రయాన్-3 ప్రయోగం




**జయభేరి, శ్రీహరికోట :**
చందమామను అందుకోవాలన్న భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) కల ఆచరణ రూపం దాల్చబోతున్నది. చంద్రయాన్ 3 శుక్రవారం మధ్యాహ్నం 2.35 గంటలకు నింగిలోకి దూసుకుపోనున్నది. 2019లో చెదిరిన కలను ఈసారి నిజం చేసి చూపాలన్న పట్టుదలతో ఇస్రో శాస్త్రవేత్తలు శ్రమిస్తున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రయోగానికి శ్రీహరికోటలోని సతీశ్‌ధావన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రంలో సర్వం సిద్ధమైంది.

### పడిలేచిన కెరటంలా..

చందమామపైకి ల్యాండర్‌ను జారవిడిచే చంద్రయాన్ 1 ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించిన ఇస్రో, చంద్రుడిపై రోవర్‌ను దింపే లక్ష్యంతో 2019 జూలై 22న చేపట్టిన చంద్రయాన్2 ప్రయోగం విఫలమైంది. ఈ వైఫల్యం నుంచి పడిలేచిన కెరటంలా ఎగసిన ఇస్రో.. లోపాలను సవరించుకొని తాజాగా చంద్రయాన్3 ప్రయోగానికి సిద్ధమైంది. ఆగస్టు 23 లేదా 24న చంద్రుడిపై ల్యాండర్ దిగుతుంది.

### ప్రయోగంలో మూడు మాడ్యూల్స్

**ప్రొపల్షన్ మాడ్యూల్:** రాకెట్‌ను నింగిలోకి తీసుకుపోయే మాడ్యూల్ ఇది. ఈ మాడ్యూల్.. రాకెట్‌ను భూ కక్ష్యలోకి ప్రవేశపెట్టి వేరుపడిపోతుంది.
**ల్యాండర్ మాడ్యూల్:** చంద్రుడిపైకి రోవర్‌ను మోసుకెళ్లి దించేది ఇదే. రాకెట్ నుంచి విడిపోయిన తర్వాత నిర్ణీత సుదూర కక్ష్యకు చేరుకొని చంద్రుడివైపు ప్రయాణిస్తుంది. చంద్రుడి ఉపరితలం నుంచి 100 కి.మీ ఎత్తులోని కక్ష్యలోకి చేరుకొంటుంది. దక్షిణ ధ్రువం వద్ద ఉపరితలంపై ల్యాండర్ దిగగానే రోవర్ బయటకు వస్తుంది.
**రోవర్:** చంద్రుడి ఉపరితలాన్ని అధ్యయనం చేసేందుకు రూపొందించిన పరికరమే రోవర్. ఇది చందమామపై ఉన్న మట్టి, మంచును పరిశీలించి సమాచారాన్ని భూమికి చేరవేస్తుంది. ఈ రోవర్ జీవితకాలం 14 రోజులు. రంభఎల్పీ, సీహెచ్ఏఎస్టీఈ పరికరాలు వాతావరణంలో ప్లాస్మా అయాన్లు, ఎలక్ట్రాన్ల సాంద్రతను, నీటి జాడలను సీహెచ్ఏఎస్టీఈ గుర్తిస్తుంది.

### 40 రోజుల ప్రయాణం

40 రోజుల తర్వాత చంద్రయాన్3 చంద్రుడిని చేరుకొంటుంది. రాకెట్ నింగిలోకి దూసుకెళ్లిన 16 నిమిషాల తర్వాత ప్రొపల్షన్ మాడ్యూల్ విడిపోతుంది. ఆ తర్వాత ల్యాండర్ భూమి చుట్టూ దీర్ఘ వృత్తాకార కక్ష్యలో తిరుగుతుంది. అత్యంత సమీపంగా 170 కిలోమీటర్లు, అత్యంత దూరంగా 36,500 కిలోమీటర్ల కక్ష్యలో పరిభ్రమిస్తుంది. అప్పుడు భూ కక్ష్యను వదిలి చంద్రుడివైపు ప్రయాణం మొదలుపెడుతుంది. చంద్రుడిని చేరుకొనేందుకు 40 రోజులు పడుతుంది. దీనికి అతి తక్కువ ఇంధనమే అవసరం పడుతుంది.

### ఆదిపురుష్ బడ్జెట్ అంతే..

చంద్రుడిపై ఇప్పటివరకు అమెరికా, చైనా, పూర్వపు సోవియట్ యూనియన్ మాత్రమే విజయవంతంగా రోవర్లను దింపాయి. చంద్రయాన్3 విజయవంతం అయితే నాలుగో దేశంగా భారత్ చరిత్ర సృష్టిస్తుంది. అమెరికా, రష్యా, చైనాలు మూన్ మిషన్ కోసం వేలకోట్లు ఖర్చు చేశాయి. ఇస్రో మాత్రం దాదాపు ఐదారు వందల కోట్ల బడ్జెట్‌తోనే ఇంతటి ప్రతిష్ఠాత్మక ప్రయోగాన్ని చేపడుతున్నది. చంద్రయాన్3కి రూ.650 కోట్ల వరకు ఖర్చు చేసినట్టు సమాచారం. ఇది ఇటీవల విడుదలైన ఆదిపురుష్ సినిమా బడ్జెట్‌కు సమానమని అంటున్నారు.

# ఆర్థిక మంత్రి నిర్మలమ్మకు బై బై నా...?




కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ నాలుగేళ్ళుగా పనిచేస్తున్నారు. ఆమె ఇప్పటికి అయిదు బడ్జెట్లు ప్రవేశపెట్టారు. వచ్చే ఏడాది ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఒకటి బకాయి ఉంది. నిర్మలమ్మ ఆర్థిక మంత్రిగా విజయం సాధించారా అంటే పెదవి విరుపే సమాధానంగా వస్తుంది. ఆమె అంతకు ముందు తొలి విడత మోడీ మంత్రి వర్గంలో రక్షణ మంత్రిగా ఉన్నారు. ఇపుడు ఆర్థిక మంత్రిగా ఉన్నారు. దేశం ఆర్థికంగా పెద్దగా పుంజుకోలేదని నిపుణులు చెబుతున్నారు. అప్పుల దిబ్బగా దేశం మారిందని ద్రవ్యోల్బనం పెరిగింది అని విమర్శలు ఉన్నారు. కరోనా తరువాత దేశంలో దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి అన్న బాధ ఆవేదన ఉంది. ఇవన్నీ ఒక ఎత్తు అయితే దేశం అనేక కష్టాలు పడుతోంది. వాటికి ఆర్థిక పరంగా మందు వేసే ఒక్క బడ్జెటూ నిర్మలమ్మ తీసుకుని రాలేదని అంటారు. ఇవన్నీ పక్కన పెడితే ఆమె నాలుగేళ్ల పాటు ఆర్థిక మంత్రిగా ఎలా కొనసాగారు అంటే మోడీ పట్ల ఆమె విధేయత పార్టీ పట్ల నిబద్ధత ప్రమాణాలుగా అని చెబుతారు.
ఇదిలా ఉంటే కేంద్ర మంత్రి వర్గ విస్తరణకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది అని అంటున్నారు. మోడీ అయిదు రోజుల ఫ్రాన్స్ పర్యటనకు ఈ గురువారం బయల్దేరి వెళ్తున్నారు. అందువల్ల ఈ నెల 13న మంత్రివర్గ విస్తరణ ఉండొచ్చు అంటున్నారు. అలాగైతే కొద్ది గంటలు మాత్రమే ఉంది. మంత్రివర్గంలో ఉండేదెవరు ఊడేదెవరు అన్న ప్రశ్నలు వస్తున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి బై బై చెప్పేసి పార్టీ పదవిని అప్పగిస్తారు అని అంటున్నారు.
ఆమె నాలుగేళ్ల ఆర్థిక మంత్రిత్వాన్ని అలా బిగ్ ట్విస్ట్ ఇచ్చి ముగిస్తారు అని అంటున్నారు. ఆమె తో పాటు చాలా మంది సీనియర్లను పార్టీ పనుల మీద నియోగిస్తారు అని అంటున్నారు.
కర్నాటక నుంచి రాజ్యసభకు గెలిచిన నిర్మలమ్మ తమిళనాడుకు చెందిన వారు. ఆంధ్రా ఆమె అత్తిల్లు. ఈ విధంగా చూస్తే ఆమె మూడు రాష్ట్రాలకు చెందిన వారిగా చెప్పాలి. ఆమెను పార్టీపరంగా సౌత్ లో బాగా ఉపయోగించుకుంటారు అని అంటున్నారు. అదే జరిగితే కొత్త ఆర్థిక మంత్రి ఎవరు అన్న ప్రశ్న వస్తోంది. ఎన్నికల వేళ సీనియర్ల సేవలు పార్టీకి అన్న రూల్ ని బీజేపీ అమలు చేయనుంది అందుకే కిషన్ రెడ్డి తెలంగాణా బీజేపీ చీఫ్ అయ్యారని అంటున్నారు. ఇదే కోవలలో కనీసంగా ఇరవై మంది మంత్రులను సీనియర్లను మోడీ మంత్రివర్గం నుంచి తప్పిస్తారు అని అంటున్నారు. మరి ఆ జాబితా ఏమిటి అన్నది చూడాల్సి ఉంది.

# పదేళ్లలో కాలం ఎంత మారిపోయింది..?




పదేళ్ల కిందట అతడో వీధి బాలుడి కిందే లెక్క. క్రికెట్ మోజుతో ముంబై మహా నగరానికి వచ్చాడు.. కాలే కడుపుతో పస్తులున్నాడు.. రగిలే కాంక్షతో రాటుదేలాడు.. పానీ పూరి విక్రయంలో సాయపడ్డాడు.. అవమానాలను సహించాడు.. అవహేళనలను భరించాడు.. కట్ చేస్తే అతడు ఇప్పుడు టీమిండియా టెస్టు ఓపెనర్. పదేళ్లలో కాలం ఎంత మారిపోయింది..? వీధి బాలుడు ఇప్పుడు గొప్ప భవిష్యత్ ఉన్నవాడిగా కనిపిస్తున్నాడు. అతడే యశస్వి జైశ్వాల్. ముంబైలాంటి నగరంలో క్రికెట్ జట్లలో అవకాశం దక్కడమే కష్టం. అలాంటిది ఓ ఊరుపేరు లేని కుర్రాడు ఎక్కడో వేరే రాష్ట్రం నుంచి వచ్చినవాడు ఏకంగా జాతీయ జట్టుకు ఎంపికవడం అంటే మామూలు మాటలు కాదు. వెస్టిండీస్ తో బుధవారం నుంచి ప్రారంభం కానున్న తొలి టెస్టులో టీమిండియా ఓపెనర్ గా ఎడమ చేతి వాటం బ్యాట్స్ మన్ యశస్వి ఇన్నింగ్స్ ప్రారంభించనున్నాడు. అది కూడా కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి. ఇంతకంటే గర్వకారణమైన విషయం అతడికి మరొకటి ఉండదు. కాగా యశస్వి టీమిండియాకు ఈ సిరీస్ తోనే ఎంపికయ్యాడు.

దీనికిముందు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) లో అతడు రాజస్థాన్ తరపున అదరగొట్టాడు. భవిష్యత్ తారగా.. మంచి అటాకింగ్ బ్యాట్స్ మన్ అయిన యశస్విని ఐపీఎల్ ప్రదర్శనతోనే కాక అంతకుముందు దేశవాళీల్లో కనబర్చిన ప్రదర్శన ఆధారంగా టీమిండియాకు ఎంపిక చేశారు. అయితే ఇక్కడే మతలబు ఉంది. మిగతా కుర్రాళ్లలా కాకుండా జైశ్వాల్ ను తొలిసారి టెస్టు జట్టులోకి తీసుకున్నారు. కుర్రాళ్ల ఫార్మాట్ అయిన టి20లకు కాదని.. వన్డేల్లోనూ ఆడించకుండా నేరుగా టెస్టు జట్టుకు ఎంపికచేయడమే అతడిని భవిష్యత్ తారగా పరిగణిస్తున్న విషయం స్పష్టమవుతుంది. గిల్ ను కాదని ఓపెనర్ గా... టీమిండియా తరపున రెండేళ్లుగా అద్భుతాలు సాధిస్తున్నాడు శుబ్ మన్ గిల్. ఓపెనర్ గా అన్ని ఫార్మాట్లలోనూ అతడే. అయితే కేవలం యశస్వి రావడంతో గిల్ ను వన్ డౌన్ కు పంపారు. అది టెస్టుల వరకేనా..? యశస్వి ఆడితే మిగతా ఫార్మాట్లలోనూ ఇలాగే చేస్తారా? అన్నది పక్కనబెడితే ఇది మాత్రం సంచలన నిర్ణయమే. కాగా ఎడమచేతి వాటం కావడం కూడా జైశ్వాల్ కు కలిసొచ్చింది. మరి అవకాశాన్ని అతడు ఏ మేరకు అందిపుచ్చుకుంటాడో చూద్దాం..?



## వింబుల్డన్‌లో సెమీఫైనల్ చేరిన సబలెంకా

బెలారస్‌కు చెందిన వరల్డ్ నెంబర్2 సీడ్ వింబుల్డన్‌లో సెమీ ఫైనల్‌కు చేరింది. అమెరికాకు చెందిన మాడిసన్ కీస్‌పై 62, 64 పాయింట్లతో విజయం సాధించింది. సైమీ ఫైనల్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కజకిస్తాన్‌కు చెందిన ఎలెనా రైబాకినా లేదంటే.. ట్యునీషియాకు చెందిన ఓన్స్ జబీర్‌తో శనివారం జరిగే ఫైనల్ బెర్తు కోసం తలపడనున్నది. అయితే, రష్యాపై ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో 2022లో టోర్నీ నుంచి బెలారసియన్ ఆటగాళ్లతో పాటు సబలెంకాను టోర్నీ నుంచి నిషేధించారు. బెలారస్ మాస్కోకు మిత్రదేశం కావడం ఇందుకు కారణంగా. ఈ ఏడాది జరుగుతున్న వింబుల్డన్‌లో సెమీ ఫైనల్‌కు చేరడంపై సబలెంకా హర్షం వ్యక్తం చేసింది. గతంలో కంటే ఈ సారి మెరుగ్గా రాణిస్తానని ఆశాభావం వ్యక్తం చేసింది. తాను చిన్ననాటి నుంచి వింబుల్డన్ గెలవాలని కలలుగన్నానని, ఇది ప్రత్యేకమైందని పేర్కొంది.




## మళ్లీ ఐసీఎంబీని పరీక్షించిన ఉత్తర కొరియా

ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని ఉత్తర కొరియా పరీక్షించింది. ఐసీఎంబీని నార్త్ కొరియా పరీక్షించినట్లు జపాన్, దక్షిణ కొరియా దేశాలు అనుమానం వ్యక్తం చేశాయి. సుదీర్ఘ దూరం వెళ్లే ఆ క్షిపణి దాదాపు గంటన్నర వరకు గాలిలో ప్రయాణించినట్లు తెలిపారు. ఆ తర్వాత ఆ మిస్సైల్ జపాన్ సముద్ర జలాల్లో పడినట్లు వెల్లడించారు. ఇటీవల అమెరికా నిఘా విమానాల ఉత్తర కొరియా గగనతలంలోకి ప్రవేశించాయి. ఈ నేపథ్యంలో నార్త్ కొరియా మరోసారి ఐసీఎంబీ పరీక్షతో అమెరికాకు వార్నింగ్ ఇచ్చినట్లు నిపుణులు చెబుతున్నారు. ఒకవేళ అమెరికా విమానాల తమ గగనమార్గంలోకి ప్రవేశిస్తే వాటిని షూట్ చేస్తామని కూడా ఉత్తర కొరియా హెచ్చరించిన విషయం తెలిసిందే. నార్త్ కొరియా చేసిన ఆరోపణల్ని అమెరికా ఖండించింది. తమ సైనిక దళాల పెట్రోలింగ్ అంతర్జాతీయ చట్టాలకు లోబడి ఉన్నట్లు వెల్లడించింది. ఇటీవల నార్త్ కొరియా వరుసగా క్షిపణుల్ని పరీక్షించడంతో ఉద్రిక్తత మొదలైంది. ఆ తర్వాత అమెరికా, సౌత్ కొరియా దేశాలు సంయుక్తంగా సైనిక విన్యాసాలు చేపట్టాయి. ఈ మధ్య కాలంలో డజన్ల సంఖ్యలో ఉత్తర కొరియా పరీక్షలు చేపట్టింది. దాంట్లో ఓ నిఘా శాటిలైట్ కూడా ఉంది. అయితే ఆ పరీక్షలో ఉత్తర కొరియా విఫలం అయ్యింది. ఘన ఇంధనానికి చెందిన ఐసీబీఎంను పరీక్షించినట్లు నార్త్ కొరియా ఏప్రిల్‌లో పేర్కొన్న విషయం తెలిసిందే.

## జ్ఞానేశ్వరి పసిడి వెలుగులు




కామన్వెల్త్ వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో భారత లిఫ్టర్లు తమ సత్తాచాటారు. స్టార్ లిఫ్టర్ మీరాబాయిచాను గైర్హాజరీలో అందివచ్చిన అవకాశాన్ని చక్కగా సద్వినియోగం చేసుకున్నారు. మహిళల 49కిలోల విభాగంలో జ్ఞానేశ్వరి యాదవ్ పసిడి వెలుగులు విరజిమ్మింది. చత్తీస్‌గఢ్‌కు చెందిన ఈ 20 ఏండ్ల యువ లిఫ్టర్ మొత్తం 176(78కి+ 98కి) కిలోల బరువు ఎత్తి వ్యక్తిగతంగా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చింది. రజత పతక విజేత జిల్లీ దాలాబెహరా 169కి(75కి+94కి) నుంచి గట్టి పోటీ ఎదురైనా జ్ఞానేశ్వరి పట్టు వదలకుండా కడదాకా తన ఆధిక్యాన్ని నిలుపుకుంది. పోటీ ముగిసిన తర్వాత స్పందిస్తూ 'భారత్ తరపున ప్రాతినిధ్యం వహించడం మాత్రమే కాదు, స్వర్ణం గెలువడం చాలా సంతోషంగా ఉంది. పోటీకి ముందు ఒక విధమైన ఒత్తిడి ఉన్నా..కోచ్ సూచనలకు అనుగుణంగా మొత్తం ఆరుసార్లు బరువులు ఎత్తి అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నాను' అని అంది. పురుషుల 55కిలోల విభాగంలో ముకుంద్ 239కిలోలతో పసిడి పతకాన్ని సొంతం చేసుకున్నాడు. మహిళల 55 కిలోల కేటగిరీలో శర్బానీదాస్‌కు రజతం, 45కిలోల విభాగంలో కోమల్ కోహర్‌కు స్వర్ణం దక్కాయి. మొత్తంగా భారత లిఫ్టర్లు వేర్వేరు విభాగాల్లో 19 పతకాలను కైవసం చేసుకున్నారు.

## 58 ఏళ్ల వయసులో.. 8వ బిడ్డకు తండ్రైన బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్




బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ 58 ఏళ్ల వయసులో ఎనిమిదో బిడ్డకు తండ్రయ్యారు. ఈ విషయాన్ని జాన్సన్ భార్య క్యారీ సిమండ్స్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. మగపిల్లాడు పుట్టినట్లు చెప్పారు. 35 ఏళ్ల క్యారీ సిమండ్స్‌తో బోరిస్ కొన్నేళ్లు సహజీవనం చేశాడు. అనంతరం 2021 మేలో వివాహం చేసుకున్నారు. వీరికి ఇప్పటికే ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఏప్రిల్ 2020లో విల్ఫ్ జన్మించగా.. డిసెంబర్ 2021లో రోమీ జన్మించాడు. ఇప్పుడు క్యారీ మూడో బిడ్డకు జన్మనిచ్చింది. బోరిస్ జాన్సన్ తొలుత 1987లో కళాకారిణి, జర్నలిస్టు అలెగ్రా మోస్టిన్ ఓవెను వివాహం చేసుకున్నాడు. అయితే అనుకోని కారణాల వల్ల వారిద్దరూ విడిపోయారు. అప్పుడు వీరికి ఎలాంటి సంతానం కలగలేదు. ఆ తర్వాత 1993లో భారత సంతతికి చెందిన న్యాయవాది, జర్నలిస్టు మెరీనా వీలర్ ను పెళ్లాడారు. 25 ఏళ్ల వైవాహిక జీవితం అనంతరం తాము విడాకులు తీసుకుంటున్నట్లు జాన్సన్‌వీలర్ 2018లో ప్రకటించారు. 2020లో ఈ విడాకుల తంతు పూర్తయ్యింది. వీరికి నలుగురు పిల్లలు ఉన్నారు. ప్రముఖ వార్తాసంస్థ బీబీసీ ప్రకారం.. ఆర్ట్ కన్సల్టెంట్ హెలెన్ మాకిన్‌టైర్ తో ఎఫైర్ కారణంగా బోరిస్‌కు మరో బిడ్డ ఉన్నాడు.

## ఆక్రమణలపై హెచ్‌ఎండిఏ వేటు



దాదాపు 600 గజాల ప్రభుత్వ స్థలం ఆక్రమణ అంశం దృష్టికి వచ్చిన వెంటనే హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ (హెచ్‌ఎండిఏ) రంగంలోకి దిగి పరిరక్షించింది. రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండలం బాగ్ హయత్ నగర్ రెవెన్యూ గ్రామం పరిధిలోని వీరన్నగుట్ట రామలింగేశ్వరస్వామి ఆలయం ప్రాంతంలో సర్వేనెంబర్ 195/1 లోగల 10 ఎకరాల 11 గుంటల ప్రభుత్వ భూమిని పరిరక్షణ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం హెచ్‌ఎండిఏకు అప్పగించింది. ఈ ప్రాంతంలో కొందరు వ్యక్తులు తాము కొనుగోలు చేసిన ప్లాట్ విస్తీర్ణానికి మించి హెచ్‌ఎండిఏ ఆధీనంలో ఉన్న స్థలాన్ని కూడా తమ స్వాధీనంలోకి తీసుకునే ప్రయత్నాలు చేశారు. హెచ్‌ఎండిఏ సైట్ ఆఫీసర్ ఈ విషయాన్ని గుర్తించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. హెచ్‌ఎండిఏ ఎస్టేట్ ఆఫీసర్ (ఈవో) కిషన్ రావు ఆదేశాల మేరకు సోమవారం ఉదయం 7 గంటలకు హయత్ నగర్ ఎమ్మార్వో వివి శర్మ, హెచ్‌ఎండిఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జగన్మోహన్ రావు, సైట్ ఆఫీసర్ పి. రాఘవేంద్రరావు, హెచ్‌ఎండిఏ ఎన్ ఫోర్స్ మెంట్ యంత్రాంగం, సర్వేయర్లు సంయుక్తంగా హద్దులను నిర్ధారించి, ఆక్రమణలను తొలగించి సరిహద్దు(బౌండ్రి)లను ఏర్పాటు చేశారు.

## మేడ్చల్‌లో ముగ్గురు అదృశ్యం



**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ముగ్గురు అదృశ్యమయ్యారు. అస్సాంకు చెంది న బాగి రాం(53) అదే ప్రాంతానికి చెందిన అజ య్, ప్రదీప్‌తో కలిసి బతుకుదెరువు కోసం ఈనెల 9న మేడ్చల్‌కు వచ్చారు. మండలంలోని రాయిలాపూర్ గ్రామ పెట్రోబంక్ సమీపంలో నివాసం ఉంటున్నారు. అజ య్, ప్రదీప్‌లు స్థానికంగా ఉన్న కం పెనీలో పనికి కుదిరారు.బాగిరాం మాత్రంఈనెల 10న రాత్రి పని కోసం మేడ్చల్‌కు వెళ్తున్నానని చెప్పి వెళ్లాడు. కానీ తిరిగి రాలేదు. అజయ్, ప్రదీప్‌లు బాగిరాం కోసం పరిసర ప్రాంతాల్లో వెతికారు. స్వగ్రామానికి వెళ్లాడేమోనని వాకబు చేసినా అక్కడికి రాలేదని తెల్సింది. దీంతో మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

**కండ్లకోయ చెందిన యువతి**

కండ్లకోయ చెందిన వెంకటేశ్వరీ(22) అయోధ్య చౌరస్తాలో ఉన్న అపార్ట్ మెంట్ లో పని చేస్తుంది. ఈ నెల 7వ తేదీన ఇంట్లో ఉండగా రాత్రి వెంకటేశ్వరికి ఫోన్ రాగానే బయటికి వెళ్లింది. మరుసటి రోజు వరకు కూడా తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆమె కోసం వెతికారు. ఫలితం లేకపోవడంతో పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో దమ్మాయిగూడ మున్సిపాలిటీ అంబేద్కర్‌నగర్ చెందిన మేకల జోసెఫ్ తీసుకెళ్లి ఉంటాడని అనుమానం వ్యక్తం చేశారు.

**పరువు పోయిందని..**

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ సుతారిగూడకు చెందిన వర్గంటి శైలజ(25) ప్రైవేట్ కంపెనీలో పని చేస్తుంది. ఆమె రెండేండ్లుగా దినకర్ అనే యువకుడిని ప్రేమించింది. ఇరువురి మధ్య మనస్పర్థలు తలెత్తడం తో కొన్ని రోజుల నుంచి మాట్లాడటం మానేసింది. ఈనెల 9న రాత్రి దినకర్ బాగా మద్యం తాగి శైలజ ఇంటికి వచ్చి, శైలజతో పాటు కుటుంబ సభ్యులను దుర్భాషలాడాడు. దీంతో మనస్తాపం చెందిన శైలజ ఆ మరుసటి రోజు మధ్యాహ్నం ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయింది. టీవీ దగ్గర పెట్టిన లేఖలో అందరి ముందు తన పరువు పోయిందని, ఇంట్లో నుంచి వెళ్లిపోతున్నాను, తనకోసం వెతకొద్దని రాసింది. కుటుం బ సభ్యులు ఆమె సెల్‌కు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ అని వచ్చింది. ఆమె కోసం వెతికినా ఫలితం లేకపోవడం తో కుటుంబ సభ్యులు మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## అమెరికా రాయబార కార్యాలయానికి లేఖ



**చైల్డ్ పోర్నోగ్రఫీ అనేది ఎంత పెద్ద నేరం అనేది చాలామందికి తెలుసు! చదువుకున్న వారికి మరింతగా తెలుసు! అయినా కూడా ఎంసీఏ చదివిన ఒక యువకుడు ఇలాంటి పాడు పనికి పాల్పడ్డాడని తెలుస్తుంది. ఈ విషయాన్ని అమెరికా హోమ్ లాండ్ సెక్యూరిటీ ఇన్వెస్టిగేషన్ గురించించడంతో ఇతగాడి బండారం హైదరాబాద్ లో బయటపడిందని తెలుస్తుంది! అవును... చైల్డ్ ఫోర్న్ వీడియోలు సోషల్ మీడియాలో ఫార్వర్డ్ చేస్తున్న ఓ ఎంసీఏ విద్యార్థిని హైద్రాబాద్ సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. అంబర్ పేటలో ఉంటున్న ఆ యువకుడు గత కొంతకాలంగా చైల్డ్ పోర్నోగ్రఫీకి సంబంధించిన వీడియోలను వేర్వేరు వెబ్ సైట్లలోకి అప్ లోడ్ చేయటంతో పాటు సోషల్ మీడియాలో కూడా షేర్ చేస్తున్నాడని అంటున్నారు.**

పూర్తివివరాల్లోకి వెళ్తే... మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లికి చెందిన ఓ యువకుడు హైదరబాద్ లోని అంబర్ పేటలో గది అద్దెకు తీసుకొని ఓ ప్రైవేటు కాలేజీలో ఎంసీఏ మూడో సంవత్సరం చదువుతున్నాడట. ఈ సమయంలో గత రెండేళ్ల నుంచి వివిధ వాట్సప్ గ్రూపుల ద్వారా వస్తున్న చైల్డ్ పోర్నోగ్రఫీ వీడియోలను డౌన్ లోడ్ చేసి చూస్తున్నాడట. అదేసమయంలో వాటిని ఇతర గ్రూపుల్లోకి ఫార్వర్డ్ చేస్తున్నాడట! దీంతో ఇతగాడు చేసే పనిని అమెరికాలోని హోమ్ లాండ్ సెక్యూరిటీ ఇన్వెస్టిగేషన్స్ గుర్తించిందట. అనంతరం ఆ సమాచారాన్ని ఇండియాలోని అమెరికా రాయబార కార్యాలయానికి లేఖ రాసిందంట. ఈ మేరకు అమెరికన్ ఎంబసీ ద్వారా సమాచారం అందుకున్న తెలంగాణ సీఐడీ అధికారులు.. అంబర్ పేటలో ఉన్న సదరు ఎంసీఏ విద్యార్థిని అదుపులోకి తీసుకున్నారని సమాచారం!! చైల్డ్ పోర్నోగ్రఫీ కేసులకు సంబంధించి తెలంగాణ పోలీసులు ఇప్పటి వరకు 43 మందిని అరెస్ట్ చేసినట్లు.. ఈ ఏడాది మార్చిలో ఆ రాష్ట్ర సిఐడి అదనపు డిజిపి ఎం.మహేష్ భగవత్ తెలిపిన సంగతి తెలిసిందే. వీటిలో ప్రాథమికంగా చైల్డ్ సెక్సువల్ అబ్యూజ్ మెటీరియల్ (సి.ఎస్.ఏ.ఎం.) అప్ లోడ్ విస్తృత ప్రసరణ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా విచారణలో వివిధ దశల్లో ఉన్న మొత్తం 31 కేసులను సమీక్షించగా.. ఇప్పటి వరకు మొత్తం 43 మందిని అరెస్టు చేశారని సమాచారం!


## ఆమె డేటింగ్ రూమర్స్ అప్పట్లో హాట్ న్యూస్

బాలీవుడ్ బ్యూటీ నర్గీస్ ఫక్రీ కెరీర్ అంత దూకుడుగా లేదని తెలుస్తుంది. 2011లో రణ్ బీర్ కపూర్ రాక్ స్టార్ సినిమా తో తెరంగేట్రం చేసిన ఈ అమ్మడు ఆ సినిమా నుంచి వరుస అవకాశాలైతే అందుకుంది కానీ స్టార్ క్రేజ్ తెచ్చుకోవడంలో మాత్రం వెనక పడింది. అయితే తనకు ఇచ్చిన పాత్రల కు మాత్రం తన గ్లామర్ తో స్పెషల్ క్రేజ్ తెచ్చుకుంటుంది నర్గీస్ ఫక్రీ. ఇక బాలీవుడ్ స్టార్స్ తో ఆమె డేటింగ్ రూమర్స్ అప్పట్లో హాట్ న్యూస్ గా మారాయి. తన మార్క్ నటన తో ఆకట్టుకుంటూ వస్తున్న నర్గీస్ ఫక్రి బాలీవుడ్ లో 3 ఏళ్లుగా సినిమాలు చేయట్లేదు. మరోపక్క పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు సినిమాతో ఆమె సౌత్ సినిమాల కు ఎంట్రీ ఇస్తుంది. వీరమల్లు సినిమాలో నర్గీస్ ది ఇంపార్టెంట్ రోల్ అని తెలుస్తుంది. ఇక అమ్మడు లేటెస్ట్ ఇంటర్వ్యూలో తను కూడా ఇంటిమేట్ సీన్స్ కి రెడీ అంటుంది. అంతేకాదు ఓటీటీ లో వస్తున్న కొత్త స్టోరీస్ లు చేసేందుకు తాను ఆసక్తిగా ఉన్నానని చెబుతుంది. అవసరమైతే హోమో సెక్స్ లెస్బియన్ పాత్రలో నటించడానికి కూడా తాను వెనకడుగు వేయనని చెబుతుంది. అయితే అలాంటి పాత్రలు కూడా చేయడానికి తనకు ఎలాంటి అభ్యంతరం లేదు కానీ వాటి లో న్యూడ్ గా నటించడం మాత్రం తన వల్ల కాదని అంటుంది. కొందరు భామలు పాత్ర పండించడం కోసం అవసరమైతే న్యూడిటీ షో చేస్తారు. అఫ్కోర్స్ అక్కడ ఒరిజినల్ గా ఏం జరుగుతుంది అన్నది పక్కన పెడితే సినిమా లో మాత్రం నిజంగానే నగ్నంగా ఉన్నారు అన్నట్టుగా చిత్రీకరిస్తారు. కానీ ఓటీటీ వచ్చాక కొన్ని సినిమాల్లో న్యూడ్ సీన్స్ ని కూడా బోల్డ్ గా చూపిస్తున్నారు.





## ఆ ఇద్దరూ కలుస్తారని ఊహాగానాలు




మిల్కీవైట్ బ్యూటీ తమన్నా వేవ్స్ హిందీ పరిశ్రమ లోను విస్తరిస్తున్నాయి. ఓవైపు బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో ప్రేమాయణం వ్యవహారం పై చర్చ సాగుతుండగానే ప్రముఖ బాలీవుడ్ దర్శకులతో సినిమాల ను ప్రకటించేందుకు సిద్ధమవుతోంది. తాజాగా ముంబై మీడియా అందించిన సమాచారం మేరకు.. మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా తొందర్లోనే కళాత్మక చిత్రాల దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ తో కలిసి పని చేసేందుకు ఆస్కారం ఉందని తెలిసింది. ఇటీవల తమన్నా జుహూ లోని దర్శకనిర్మాత భన్సాలీ కార్యాలయం వెలుపల కనిపించడంతో రకరకాల ఊహాగానాలు తెరపైకొచ్చాయి. ఆ ఇరువురి అరుదైన కలయిక గురించి పుకార్లకు ఇది దారితీసింది. ఈ కలయికలో సినిమా పై ఎటువంటి అధికారిక నిర్ధారణ లేదా తిరస్కరణ లేకపోవడంతో ఓ భారీ ప్రాజెక్ట్ కోసం ఆ ఇద్దరూ కలుస్తారని ఊహాగానాలు సాగుతున్నాయి. భన్సాలీ ప్రస్తుతం తన వెబ్ సిరీస్ హీరామాండి చిత్రీకరణను ముగించి ఆపై రణవీర్ సింగ్ తో 'బైజు బావ్రా' చిత్రీకరణకు వెళతారు. తదుపరి ప్రాజెక్ట్ గురించి భన్సాలి ఇంకా ప్రకటించాల్సి ఉంటుంది. ఇక తమన్నా రెండు పడవల ప్రయాణం లో సక్సెసవుతుండడం ఆశ్చర్యపరుస్తోంది. ఓవైపు సౌత్ మరో వైపు హిందీ చలన చిత్రసీమల్లో వరుస అవకాశాలతో షాకిస్తోంది ఈ బ్యూటీ. తమన్నా సౌత్ లోను వరుస చిత్రాలతో బిజీ గా ఉంది. ఓవైపు మెగాస్టార్ చిరంజీవి సరసన భోళా శంకర్ లో నటించిన తమన్నా అటు తమిళంలో సూపర్ స్టార్ రజనీకాంత్ సరసన జైలర్ చిత్రం లో నటించింది. ఈ రెండు చిత్రాలు త్వరలో విడుదల కు సిద్ధమవుతుండడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఇంత లోనే కళాత్మక చిత్రాల దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీతో తమన్నా భేటీ పై ఆసక్తి మొదలైంది.



## 'లాల్ సలామ్' లో తన పార్ట్ షూట్ కంప్లీట్ చేసిన రజినీకాంత్

సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రస్తుతం నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో మేజర్ మూవీ చేస్తున్నారు. ఆగష్టు 10న ఈ మూవీ గ్రాండ్ గా రిలీజ్ కానుంది. దానితో పాటు సూపర్ స్టార్ రజనీకాంత్ తదుపరి లాల్ సలామ్ మూవీలో ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. ఐశ్వర్య రజనీకాంత్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో విష్ణు విశాల్, విక్రాంత్ సంతోష్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా క్రికెట్ నేపథ్యంలో యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతోంది. విషయం ఏమిటంటే, ఈ రోజుతో రజనీకాంత్ పాత్రకు సంబంధించిన అప్‌డేట్‌ను వెల్లడించారు. ఆయన ఈ సినిమా కోసం తన పార్ట్ షూట్ ని కంప్లీట్ చేసుకున్నట్లు మేకర్స్ తెలిపారు. కాగా రజినీకాంత్ షూటింగ్‌ను పూర్తి చేసిన తర్వాత ఆ ఆనందకర క్షణాన్నియూనిట్ తో కలిసి ఒక పిక్ ద్వారా పంచుకున్నారు. ఈ సినిమాని గ్రాండ్ లెవెల్లో లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందించిన ఈ సినిమా వచ్చే ఏడాది థియేటర్లలో విడుదల కానుంది.

## కమల్ హాసన్ సూపర్‌హిట్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్‌కి సీక్వెల్‌ను కన్ఫర్మ్ చేసిన డైరెక్టర్!



క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన కమల్ హాసన్ వేట్టైయాడు విలయ్యాడు సినీ ప్రియులకు ఇష్టమైన చిత్రం. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం క్రైమ్ థ్రిల్లర్ జానర్‌లో కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేసింది. ఇద్దరు సీరియల్ కిల్లర్లను గుర్తించే పోలీసుగా కమల్ నటించాడు. జ్యోతిక మరియు కమిలినీ ముఖర్జీ కథానాయికలుగా నటించారు. ఈ చిత్రం తెలుగులో రాఘవన్ పేరుతో విడుదలైంది. ఇటీవల ఇంటర్వ్యూలో, గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఈ సినిమాకి సీక్వెల్ ఉన్నట్లు ధృవీకరించారు. గౌతమ్ మీనన్ ఇటీవలే కమల్‌ని కలిశానని, 45 నిమిషాల చిత్ర కథను చెప్పానని చెప్పాడు. సెకండ్ పార్ట్ స్క్రిప్ట్ వర్క్ దాదాపు పూర్తయిందని తెలిపారు. విక్రమ్ యొక్క ధ్రువ నట్చతిరమ్ విడుదల తర్వాత వేట్టైయాడు విలయ్యాడు 2 పై దృష్టి పెడతానని చెప్పాడు గౌతమ్ మీనన్. ఇటీవల, వేట్టయ్యాడు విలయ్యాడు థియేటర్లలో రీ రిలీజ్ అయ్యి, గ్రాండ్ సక్సెస్ అయింది. హారిస్ జయరాజ్ ఈ సినిమాకి సంగీతం అందించారు.

## గతంలో జరిగిన అవమానం




కావ్య కళ్యాణ్.. ఈ పేరు చెప్పగానే టక్కున గుర్తుపట్టకపోవచ్చు. 'గంగోత్రి' చిత్రంలో వల్లంగి పిట్ట సాంగ్ చైల్డ్ ఆర్టిస్ట్ అంటే దాదాపుగా సినీ ప్రియులందరికీ గుర్తుపట్టేస్తారు. ఆ తర్వాత 'ఠాగూర్' 'బన్నీ' 'అడవిరాముడు' ఇంకా తదితర చిత్రాలతో నటించి ఆకట్టుకుంది. తాజాగా తనకు గతంలో జరిగిన అవమానాన్ని గుర్తుచేసుకుంది. రీసెంట్ గా 'బలగం' చిత్రంతో భారీ హిట్ అందుకుని కాస్త పాపులారిటినీ దక్కించుకుంది కావ్య. అంతకుముందు ఒకటి రెండు చిత్రాలు చేసిన అంతగా గుర్తింపు పొందని ఈ భామ.. 'బలగం' చిత్రంతో మాత్రం హీరోయిన్ గా మంచి ఫేమ్ దక్కించుకుంది. ఈ చిత్రం ఆమె కెరీర్ లోనే బిగ్గెస్ట్ సక్సెస్. అలాగే ఈ చిత్రం ఏకంగా 100కు పైగా అంతర్జాతీయ అవార్డులను అందుకుంది. అయితే ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ.. శ్రీసింహా హీరోగా తెరకెక్కుతున్న 'ఉస్తాద్' లో నటిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా సినిమా ప్రమోషన్స్లో పాల్గొంది. ఇందులో భాగంగానే తనకు జరిగిన చేదు అనుభవాన్ని గుర్తుచేసుకుంది. ఓ సందర్భంలో తన శరీరాకృతిపై అవహేళనలు ఎదుర్కొన్నట్లు చెప్పింది. ఓ సినిమా ఆడిషన్స్ కోసం వెళ్లినప్పుడు.. దర్శక నిర్మాతలు బాడీ షేమింగ్ చేశారని పేర్కొంది. మీరు చాలా లావుగా ఉన్నారు. ఇలా ఉంటే ఛాన్స్ లు రావు. ముందు కాస్త సన్నగా అవ్వండి అని హేళన చేసినట్లు వెల్లడించింది. అయితే తాను మాత్రం వాటిని అస్సలు పట్టించుకోకుండా.. కెరీర్ లో ముందుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపింది. ఇక చైల్డ్ ఆర్టిస్టుగా తెలుగులో పలు సినిమాలు చేసిన కావ్య కళ్యాణ్ రామ్.. 'మసూద' సినిమాతో టాలీవడ్ లో హీరోయిన్ గా అరంగేట్రం చేసింది. ఈ సినిమా మంచి హిట్ అందుకున్నప్పటికీ.. కావ్య పాత్రకు అంతగా స్కోప్ లేకపోవడంతో సరైన గుర్తింపు రాలేదు. ఆ తర్వాత ఆమె చేసిన 'బలగం' మాత్రం బ్లాక్ బాస్టర్ హిట్ కావడం వల్ల.. యూత్ లో కాస్త క్రేజ్ ను దక్కించుకుంది. ఈ క్రమంలోనే ఇప్పుడు 'ఉస్తాద్' లో నటిస్తోంది. ఫణిదీప్ దర్శకత్వంలో ఈ చిత్రం వస్తోంది. ఈ సినిమాలో ప్రముఖ దర్శకుడు గౌతమ్ మేనన్ కూడా ఓ కీలక పాత్రలో నటించారు. ఈ సినిమా ఆగస్టు 12న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## 'ఆరాధ్య' పాటకు ప్రశంసలు



టాలీవుడ్ రౌడి స్టార్ విజయ్ దేవరకొండ, బ్యూటీఫుల్ టాలెంటేడ్ హీరోయిన్ సమంతా రూత్ ప్రభు నటించిన చిత్రం 'ఖుషి'. అత్యంత అంచనాలున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ సెప్టెంబర్ 1న థియేటర్లలో కి రావడానికి సిద్ధంగా ఉంది. ఇక ప్రమోషనల్ యాక్టివిటీస్ ప్రారంభం కావడంతో సినిమాపై అంచనాలు మరింత పెరుగుగున్నాయి. శివ నిర్వాణ రచన దర్శకత్వం వహించిన ఈ చిత్రం విడుదల కోసం ఓ వర్గం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మొదటి పాట 'నా రోజా నువ్వే' మంచి రెస్పాన్స్ అందుకున్న విషయం తెలిసిందే. ఆ సాంగ్ క్లిక్ కావడంతో అంచనాలు భారీగా పెరగగా, రెండో పాట కూడా అదే అదే స్థాయిలో క్రేజ్ అందుకునేలా రిలీజ్ చేశారు. ఈ వారం ప్రారంభంలో థ్రిల్లింగ్ ప్రోమో విడుదల తరువాత, మేకర్స్ ఇప్పుడు 'ఆరాధ్య' అనే మంత్రముగ్ధులను చేసే పూర్తి లిరికల్ వీడియోను ఆవిష్కరించారు. చాలా కూల్ గా శాస్త్రీయతకు దగ్గరగా ఉండే ట్యూన్స్ హైలెట్ అయ్యాయి. కొత్తగా పెళ్లయిన జంట మధ్య మధురమైన ప్రేమ యొక్క సారాంశాన్ని అందంగా ప్రజెంట్ చేశారు. విజయ్, సమంతల ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీకి అసలు పేరు పెట్టాలేని విధంగా ఉంది. మ్యాజికల్ మాంటేజ్ షాట్‌లు ప్రతి జంట వివాహానంతరం కలలు కనే అందమైన జీవితాన్ని వర్ణిస్తాయి. ప్రశంసలు పొందిన గాయకులు సిద్ శ్రీరామ్, చిన్మయి గాత్రాలు అద్భుతంగా ఉన్నాయి. వారి గణం 'ఆరాధ్య' పాటతో మరో లోకానికి తీసుకు వెళ్లాయి. హేషామ్ అబ్దుల్ వహాబ్ స్వరపరిచిన సంగీతం సాహిత్యానికి అనుబంధంగా ఉంది. అతను తన టాలెంట్ ను మరోసారి నిరూపించుకున్నాడు. ఇక దర్శకత్వంతో పాటు 'ఖుషి' చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు కూడా శివ నిర్వాణ అందించారు. జి మురళి ఫోటోగ్రఫీ డైరెక్టర్‌గా చిత్ర విజువల్ బ్యూటీని క్యాప్చర్ చేయగా, ప్రవీణ్ పూడి ఫుటేజీని నైపుణ్యంగా ఎడిట్ చేశారు. ఈ చిత్రంలో జయరామ్, సచిన్ ఖేడేకర్, మురళీ శర్మ, లక్ష్మి, అలీ, రోహిణి, వెన్నెల కిషోర్, రాహుల్ రామకృష్ణ, శ్రీకాంత్ అయ్యంగార్, మరియు శరణ్య ప్రదీప్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. యాక్షన్ సన్నివేశాలకు పీటర్ హెయిన్ మరియు వి వెంకట్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న 'ఖుషి' తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళంతో సహా పలు భాషల్లో విడుదల కానుంది.

## ఒక్కటి కూడా సక్సెస్ ను తెచ్చి పెట్టలేదు



ఎంఎస్ ధోని సినిమా తో మంచి గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ కియారా అద్వానీ ఆ తర్వాత తెలుగు హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ తన స్టార్ డమ్ ను పెంచుకుంది. భరత్ అనే నేను సినిమా తో తెలుగు లో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అదే సమయం లో ఈ అమ్మడు లస్ట్ స్టోరీస్ సిరీస్ తో బాలీవుడ్ లో మోస్ట్ పాపులర్ స్టార్ గా మారిపోయింది. హీరోయిన్ గా ఈ అమ్మడు హిందీ తో పాటు తెలుగు లో చేసిన సినిమాల్లో సక్సెస్ రేటు చాలా తక్కువగా ఉంది. పైగా ఈ మధ్య కాలం లో ఈమె చేసిన సినిమాలు థియేట్రికల్ రిలీజ్.. ఓటీటీ రిలీజ్ అయిన సినిమాలు నిరాశ పరిచాయి. గత కొన్నాళ్లుగా ఈమెకు ఒక్కటి కూడా సక్సెస్ ను తెచ్చి పెట్టలేదు. సత్యప్రేమ్ కి కథ ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా కూడా నిరాశ పర్చింది. అంతకు ముందు వచ్చిన గోవింద నామ్ మేరా సినిమా ఫ్లాప్ గానే నిలిచింది. దాంతో కియారా అద్వానీ కెరీర్ పై ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇప్పటికే హిందీ లో ఈమె ఆఫర్లు తగ్గాయి అంటూ టాక్ వినిపిస్తుంది. బాలీవుడ్ లో ఈ అమ్మడికి ఆఫర్లు రాకుంటే పూర్తిగా సౌత్ సినిమాలకే పరిమితం కావాల్సి ఉంటుంది. ప్రస్తుతం కియారా అద్వానీ తెలుగు లో గేమ్ ఛేంజర్ సినిమా చేస్తున్న విషయం తెల్సిందే. రామ్ చరణ్.. శంకర్ కాంబో లో రూపొందుతున్న ఆ సినిమా లో కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తోంది. కియారా ఓకే చెప్పాలే కానీ తెలుగు లో వరుసగా ఆఫర్లు వస్తాయి. గేమ్ ఛేంజర్ సినిమా సూపర్ హిట్ అయితే తెలుగు సినిమా ఇండస్ట్రీ తో పాటు తమిళ సినీ ఇండస్ట్రీ నుంచి కూడా ఆమెకు ఆఫర్లు వస్తాయి. దాంతో బాలీవుడ్ లో హిట్స్ రాకున్నా... ఆఫర్లు రాకున్నా కూడా సౌత్ లో కియారా అద్వానీ బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com